ప్రకటన

ప్రఖ్యాత బొంబాయి "దస్తూర్" వారు విద్యార్థులకు కాలేజీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, లీడర్లకు, మెడికల్ వారికి సెంట్రల్ రాష్ట్ర ఉద్యోగులకు వకీళ్ళకు మొదలైన నేత్ర సంబంధమైన సలహాలకు ప్రత్యేక కన్సల్టేషను ఇప్పుడు ఇస్తున్నారు.

గమనిక:- సలహాలకు అర్జీలు ఇచ్చిన వారికి పరీక్షకూడా లేదు.

"దస్తూర్" ఆప్టల్‌మిక్ రిఫ్రాక్షన్ క్లినిక్.

87- డి నరోజీనాదేవీరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6136.

సంపుటము 11 సంచిక 106

Estd. 1925. Reg. H7

గోలకొండ పత్రిక

హైదరాబాద్, బుధవారం 24 - 4 - 57

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 0 - 1 - 0 (లేక 7 నయాపైసలు)

100703

జోర్డాన్ ప్రభుత్వ రాజీనామా

కైరో, ఏప్రిల్ 23

జోర్డాన్ ప్రభుత్వం రాజీనామా యిచ్చినట్లు కైరో రేడియో ప్రకటించినది. జోర్డాన్ ప్రధాని డా॥ హుసేన్ ఖలిది తన మంత్రివర్గ రాజీనామాను నేడు రాజు హుసేన్‌కు అందజేసినట్లు రేడియో పేర్కొన్నది. ఇంతకు ముందు ప్రధాని మంత్రివర్గ సమావేశాన్ని జరిపి సుదీర్ఘంగా పరిస్థితుల్ని చర్చించారు.

మాండలిక సంఘాల సిఫారసుల్ని తగురీతిని గౌరవించాలి

అప్పుడే వాటిని నెలకొల్పిన ఆశయం నెరవేరుతుందని

డా॥ రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నిక

ఉపరాష్ట్రపతి పదవికి వేరే పోటీలేదు

గనుక అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భారత ఉపరాష్ట్రపతిగా డా॥ రాధాకృష్ణన్ పోటీలేకుండా ఎన్నుకోబడినట్లు నేడు అధికార ప్రకటన వెలువడింది.

ఉపరాష్ట్రపతి ఎన్నిక పరిపాలన్ అధికారిగా నియమింపబడిన శ్రీ ఎం. ఎస్. కాలే నేడు డా॥ రాధాకృష్ణన్ విరోధిపక్ష ఎన్నికను అధికారయుతంగా ప్రకటించారు.

రాధాకృష్ణన్ నామినేషన్ ఉపసంహరణ గడువు సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసే నాటికి నామినేషన్ లేనందున నేడు ఎన్నిక ప్రకటన జరిగింది.

ఈ వారాంతానికి విచారణ ప్రారంభం

భద్రాచలం పడవ ప్రమాదం గురించి

హైదరాబాద్, ఏప్రిల్ 23

భద్రాచలం పడవ ప్రమాదంపై విచారణ మరో మూడు రోజుల్లో ప్రమాదస్థలంవద్ద ప్రారంభం కానున్నది. కోర్టులిస్టుగా ఇంజనీరు శ్రీ [illegible] మద్రాసు నుండి 25న [illegible] వచ్చి సర్వాత్మక విచారణ [illegible] ఇస్తుంది. భద్రాచలం [illegible] ప్రమాదానికి [illegible] ఇవ్వనున్నారు.

తిరిగి వచ్చిన తరువాత విచారణ సంఘసభ్యులు తాము ఏలా విచారణ నిర్వహించాలన్న పద్ధతిని నిర్ణయించుకుంటారు.

విచారణలో సంబంధమున్నవారందరికీ నోటీసులు పంపించి విచారణ సంఘ సభ్యులు కొత్తగూడెం, భద్రాచలం మున్నగు అనేక ప్రాంతాలకు వెళ్లారు. అక్కడ జరుగుతున్న ప్రమాదం నుండి బ్రతికి బయటపడినవారివద్ద స్టేట్‌మెంట్లు తీసుకుంటారు.

పడవప్రమాద విచారణ సంఘంలో ఉన్నవారు: శ్రీ ఆర్. వి. కృష్ణారావు (ఎం. ఎల్. ఎ.) చైర్మన్, శ్రీ ఎస్. పరోత్తమరెడ్డి (ఎం. పి.), ఎల్. కె. అనంతకృష్ణ అయ్యర్ (ఇంజనీర్), ఎ. కె. కె. నంబియార్ (బి. ఎ. పి.), గులాం హైదరు (రెవెన్యూబోర్డు సీనియరు సభ్యుడు).

(ఎ. ఎన్. ఎస్)

లోలగింపబడిన ప్రాథమిక ఉపాధ్యాయుల కొన్ని దిగువండ్లను పునర్వ్యవస్థీకరించుకొని నిరవధిక్రమాదోపవాసగర్ నిరశన దీక్షను ప్రారంభించి నేటికి ఆరు రోజులు.

డి.బి.ఆర్. మిల్స్‌లో టూల్స్‌డౌన్ సమ్మె ఉపసంహరణ

కార్మికమంత్రి హామీపై

హైదరాబాద్, ఏప్రిల్ 23

ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య యీనాడు డి-బి ఆర్- మిల్స్ వర్కర్ల కోర్కెలను గురించి చర్చలోచించడానికి వాగ్దానం కావించినందున నిన్న ప్రతిపాదించిన టూల్స్‌డౌన్ సమ్మె నేటినుండి ఉపసంహరించబడుతుంది.

వర్కర్లు ఎక్కువ జీతాలను అలవెన్సులన్ని కోరుతున్నారు.

వర్కర్ల రాయబారవర్గం ఒకటి శ్రీ టి. అంజయ్య హైదరాబాద్ (బి-న్-టి-యు-ఎన్ - అధ్యక్షుడు) నాయకత్వాన కార్మిక మంత్రిని నేడు కలిసింది. తాను ఇటీవలనే కార్మిక శాఖను స్వీకరించానని త్వరలో విషయాలు పరిశీలిస్తానని కార్మికమంత్రి మీ ఇచ్చారు.

మేడేను జీతంతో వెలువడినదిగా ప్రకటించాలని ప్రయోజనం యజమానులుకూడా అందుకు అనుసరించేటట్లు చేయాలని శ్రీ అంజయ్య కార్మిక మంత్రిని కోరారు.

దక్షిణ జోనల్ కౌన్సిల్

హైదరాబాద్, ఏప్రిల్ 23

మే మొదటి వారంలో జరుగవలసిన దక్షిణ జోనల్ కౌన్సిల్ ప్రారంభోత్సవం వచ్చేనెల పార్లమెంటు సమావేశం దృష్ట్యా మూడో వారంలో జరుగవచ్చునని తెలుస్తున్నది.

ప్రపంచ కళాఖండాలను దర్శించుటకు

అమూల్య అవకాశం!

మూడవ అంతర్జాతీయ సమకాలీన చిత్ర కళా ప్రదర్శనం

ప్రపంచపు పెద కళా సంపదను చూడండి

స్థలము :-

పారిశ్రామిక ప్రదర్శన మైదానం

ముషీరాబాద్ రోడ్, హైదరాబాద్-(ద)

వ్యవధి: సా॥ 5-0 నుండి 9-0 గం॥ వరకు.

25 ఏప్రిల్ వరకు మాత్రమే.

ప్రవేశరుసుము. 5 నయాపైసలు.

కమ్యూనిస్టుల ఆత్మ విమర్శ

ప్రజాభీష్టాన్ని తీర్చ లేదని ఒప్పుకోలు

హైదరాబాద్, ఏప్రిల్ 23

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రీయ నగరంలో సమావేశమైనప్పుడు తమ పార్టీ ప్రజలకు చేయవలసినంత సేవను చేయలేదని, కనీసం ప్రాథమికమైన కార్యక్రమాల్ని నిర్వహించలేదని ఒప్పుకొన్నది.

ఆంధ్ర ప్రదేశ్‌లో మొన్నటి జరిగిన ఎన్నికలలో పార్టీ పరాజయానికి కారణాలను పేర్కొంటూ పార్టీలో ఉరుకుదనం తగ్గడం అందుకు కారణమని వివరించినది.

ఏప్రిల్ 11 నుండి 20 వరకూ 10 రోజులపాటు జరిగిన ఆ సమావేశం ఎన్నికల ఫలితాలపై ఆమోదించిన ఒక సుదీర్ఘమైన తీర్మానం నేడు పత్రికలకు విడుదల చేయబడింది.

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ కూడ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ, తదితర వామపక్షాలు విశాలమైన కాంగ్రెసుతో పోటీ చేసినంతే ప్రతిపక్షాలను గణనీయమైన విజయాలు సాధించి ఉండేవని తీర్మానంలో పేర్కొన్న అంశం కేరళలోనూ, [illegible] కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక ఆధారంగా పార్టీ ప్రజలకు చేయవలసినంత సేవను చేయలేదని, కనీసం ప్రాథమికమైన కార్యక్రమాల్ని నిర్వహించలేదని ఒప్పుకొన్నది.

పార్టీ నిర్మాణంలో పొరపాట్లు జరిగాయని ఒప్పుకొంటూ, పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులకు కృతజ్ఞతలు తెలిపింది.

ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ, తదితర వామపక్షాలు చాల అనుకూల పరిస్థితిలో ఎన్నికలకు నిలిచినవని ఆ తీర్మానం పేర్కొన్నది. ఆంధ్రలోని కాంగ్రెసు మంత్రివర్గం మత పార్టీ అభ్యర్థుల విషయానికి అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాలు చాల ఉన్నవని ఆ తీర్మానం పేర్కొన్నది.

పార్టీ శీఘ్రమైన ఆర్థిక, రాజకీయ, సంస్థాగత సమస్యల్ని ఎదుర్కోవలసి రావడంతో ఎన్నికలకు తగ్గ విధాలుగా చేసుకొనలేకపోయిందని ఆ తీర్మానం పేర్కొన్నది.

నాగార్జున సాగర్ వద్ద ఆదర్శ గ్రామం

నెలకొల్పాలని ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 23

నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డు అభివృద్ధి కమిటీ నేడిక్కడ సమావేశమై మూసీనదిపై నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టువద్ద నెలకొల్పిన ఆదర్శ గ్రామంలాటి గ్రామాన్ని నాగార్జున సాగర్ వద్ద నెలకొల్పాలని నిర్ణయించినది.

చీఫ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ ఎన్. రాజవర్తి అధ్యక్షతన సమావేశమైన ఈ కమిటీ ఆ ఆదర్శ గ్రామములో కాలువ చీఫ్ ఇంజనీర్లు జె. నిజాముద్దీన్, జి. పి. నరసింహారావు, జాం చీఫ్ ఇంజనీరు జఫర్ అలీ, వ్యవసాయశాఖ డైరెక్టర్ కె. టి. నాయుడు, ప్రాజెక్టు ఆర్థిక సలహాదారుడు శ్రీ ఎ. ఎల్. నర్సింహా, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ సుబ్బేశ్వరరావు, డా॥ నాగభూషణం, కంట్రోలుబోర్డు కార్యదర్శి శ్రీ డి. విశ్వనాథం పాల్గొన్నారు.

ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు ఆంధ్రకు విస్తరణ

త్వరలో రాష్ట్రప్రభుత్వం తగుచర్యల్ని గైకొంటుందని శ్రీ వి.బి. రాజు

హైదరాబాదు, ఏప్రిల్ 23

హైదరాబాద్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డును ఆంధ్ర ప్రాంతానికి కూడ విస్తరించవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం త్వరలో తగు చర్యల్ని గైకొంటుందని ప్లానింగ్ మంత్రి వి. బి. రాజు నేడు సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ గ్రాంట్సులో గ్రామ పరిశ్రమల పరిశ్రమల ప్రచార నిమిత్తం ఏర్పాటు చేసిన అఖిలభారత సదస్సు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు-

ప్రస్తుతం హైదరాబాదు బోర్డు తెలంగాణాలోని గ్రామ పరిశ్రమల పరిశ్రమల అభివృద్ధి విషయాన్ని చూస్తుండగా ఆంధ్ర లోని కేంద్ర బోర్డు ఆ పని చేస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం యిచ్చే వివిధ గ్రాంటుల్ని సద్వినియోగం చేయడానికి హైదరాబాదు తన బోర్డు అధికారాన్ని ఆంధ్రకు కూడ ఓడిపించడం [illegible]

శ్రీ రాజు [illegible] ప్రకటిస్తూ "కేంద్ర గ్రాంటుల్ని పూర్తిగా ఉపయోగించుకొంటున్న సంస్థలలో యిది ముఖ్యమైనదన్నారు

రాష్ట్రంలో పెద్ద పరిశ్రమలు లేకపోవడంవలన గ్రామ మరియు కుటీర పరిశ్రమలే గ్రామీణ ప్రజలకు అనంగా పని కల్పిస్తున్నవని ఆయన అన్నారు- ఈ పరిశ్రమలు వినియోగ వస్తువుల ఉత్పత్తి సాధ్యతను స్వీకరించాలి. ప్రజలు కూడ గ్రామ పరిశ్రమల ప్రయోజనార్థం ఆ వస్తువులనే ఎక్కువగా ఉపయోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు-

ఇంతకు ముందు బోర్డు కార్యదర్శి శ్రీ కె. వైద్యనాథన్ మంత్రిని అభ్యర్థిస్తూ ఖాదీగ్రామ వస్త్రాలు ప్రదర్శించబడుచోట ఖాదీని ప్రదర్శించవలసిందని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినదన్నారు- అందువలన ఖాదీని ఎక్కడ ప్రదర్శించ లేకపోయినా 14 యితర గ్రామ పరిశ్రమ వస్తువుల ప్రదర్శించబడినవి-

ఇంద్రసేవాసదన్‌కు నిజాం గ్రాంటు

హైదరాబాద్, ఏప్రిల్ 23

నిజాం జానకమ్మ కర్తృత్వ సంఘం నెలకు రు. 450 చొప్పున మూడేళ్ళపాటు ఇంద్రసేవా సదన్ (మహిళా శిశు అనాథ శరణాలయం) కు గ్రాంటును మంజూరు చేసింది. ఈ సదన్‌ను శ్రీమతి సంగం లక్ష్మీబాయి (ఎం-పి) నిర్వహిస్తున్నారు

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ

మే 13 నుండి సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

[illegible] కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ మే 13 నుండి 18 వరకూ ఢిల్లీలో సమావేశమై కేరళలో అధికారాన్ని స్వీకరించిన తమ పార్టీ నూతన దృక్పథాన్ని గురించి చర్చలు జరుపుతుంది. పార్టీ పొలిట్‌బ్యూరో మే 9 నుండి సమావేశమౌతుంది.

పిచ్చివారికి సౌలభ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

పంజాబ్ ప్రభుత్వం నేడు హిందూదేశ ప్రదేశ్‌ను ఏర్పరచడమే పిచ్చివారికి ప్రత్యేక సౌకర్యాన్ని కల్గించినది. పంజాబ్‌కు చెందిన పిచ్చివారిపై వసూలు చేయబడే రు. 2,603 పేపేటేక్స్ తీసివేస్తూ పంజాబ్ ప్రభుత్వం రద్దుచేసి ఆ పిచ్చివారిని అన్ఫిట్ ఫర్ పిచ్చి అనే పట్టికలో చేర్చుకొన్నది.

ఉత్తర మాండలిక సంఘ సమావేశంలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరన్ ఈ విషయాల్ని ప్రకటించారు.

ఫ్రాన్సుకు బుల్గానిన్ హెచ్చరిక

ప్రధాని మోలట్‌కు వ్రాసిన లేఖ

మాస్కో, ఏప్రిల్ 23

[illegible] ఫ్రాన్సు ప్రధాని మోలట్‌కు వ్రాసిన లేఖవల్లా ఈ విషయమై ఫ్రాన్సు, బి. ఆర్ ప్రారంభించిన యుద్ధ ఖర్చు ఆ రెండు దేశాలకూ మూడవదున్న లిబియాల్ని కల్గించునని హెచ్చరించారు-

'ఇజ్వెస్టియా' పత్రికలో ప్రచురించబడిన ఈ లేఖ గత సెప్టెంబర్, అక్టోబర్‌లలో బుల్గానిన్, మోలట్‌ల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో ఒక భాగం-

పండిట్ పంత్ వివరణ

ఉత్తర మాండలిక సంఘానికి హోం మంత్రి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కేంద్ర హోం మంత్రి పండిట్ గోవింద వల్లభ్ పంత్ నేడిక్కడ ఉత్తర జోనల్ కౌన్సిల్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ఈ మాండలిక సంఘాలు, అవి ఏర్పాటు చేయబడిన ఆశయాల్ని నిర్వహించాలంటే వాటి సిఫార్సుల్ని తగు విధంగా గౌరవించాలన్నారు.

ఈ జోనల్ కౌన్సిళ్ళు నలభై సంఘాలుగా ఉంటాయి. ఉత్తర కౌన్సిల్‌లో రాజస్థాన్, పంజాబ్, జమ్ము కాశ్మీర్, ఢిల్లీ, హిమాచల ప్రదేశ్ ప్రతినిధులుంటారు- జోనల్ కౌన్సిల్ సమావేశం జరగడం యిదే ప్రథమం.

రాష్ట్ర ప్రభుత్వాలు మరి అభిప్రాయాల్ని కూడ గమనించి, వివిధ సమస్యల్ని రాష్ట్ర దృష్టిలోనూ, అంతర రాష్ట్రీయ దృష్టిలో చూడ మంత్రిత్వాలు నిర్వహించుకొనే దృక్పథం పైన జోనల్ కౌన్సిళ్ళ విజయం ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

"దేశంలో మాండలిక సంఘాల నిర్మాణాన్ని చాల మంది ఆహ్వానించగా కొందరు అది ఆయా రాష్ట్రాల్ని కలవరించి బలమైన సంస్థల కేంద్రాన్ని బలహీన పర్చగలదన్నారు. కాని అది రాష్ట్రాల మధ్య సద్భావ సంబంధాల్ని పెంపొందించి కేంద్రాన్ని, రాష్ట్రాలను కూడ బలపర్చడానికి దోహదం చేయాలని ఆశిస్తున్నాను."

"ఫెడరల్ ప్రభుత్వ విధానంలోని అమెరికా, ఆస్ట్రేలియా మున్నగు దేశాల్లో రాష్ట్రాల సంఘాలు ఉన్నవి. కేంద్రం లేక రాష్ట్రాల శాసనాధికారాలకు భంగం కల్గించని అంతర రాష్ట్రీయ సదస్సును సృష్టించడమే ఈ మాండలిక సంఘాల ఆశయం- ప్రతి జోనులోను ఆయా రాష్ట్రాలు సమావేశమై ఒకరికొకరికి సహాయపడుతూ ప్రతి జోన్ యొక్క ఆర్థిక, సాంఘిక అభివృద్ధి తద్వారా మొత్తం దేశ అభివృద్ధి సంక్షేమాల అభివృద్ధికి దోహదంచేసే విధంగా సహకార యత్నాన్ని జరగగలవు.

"మొత్తం మాండలిక సంఘాల భావాన్ని పురోగమించిన గౌరవం ఉత్తరజోనకు చెందుతుంది. పంజాబ్, పెప్సు హిమాచల ప్రదేశ్ సంయుక్త నలభై సంఘం మొన్నటి వరకూ పనిచేయడం మీకు తెలుసు- ఆ సంఘం అనేక విధాలుగా సేవ చేసింది కూడా- "మాండలిక సంఘాల ప్రధాన ఆశయం: 1 దేశ సమైక్యతకు దోహదం చేయడం (2) రాష్ట్రీయ, ప్రాంతీయ, భాషా కక్షలు పెరగకుండా నిరోధించడం (3) కొన్ని సందర్భాలలో విడదీయడంవలన కలిగిన నష్టాల్ని తొలగించి రాష్ట్రాల పునర్మీమాంసలో ఆర్థిక పురోభివృద్ధి సక్రమంగా జరిగేటట్లు చూడటం (4) ఆర్థిక, సాంఘిక అంశాల్ని పరిష్కరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి అనుభవాల్ని ఒకరు తెలుసుకొని, సోదరత్వ సహకారాన్ని పెంపొందించేందుకు ఒక విధమైన విధానాల్ని అనుసరించేటట్లు చూడటం (5) పెద్ద అభివృద్ధి పథకాల్ని త్వరగా, విజయవంతంగా అమలు జరపడానికి ఒకరితో ఒకరు సహకరించడం (6) దేశం వివిధ ప్రాంతాల మధ్య రాజకీయ "సమానత్వం" నిర్వహించేటట్లు చూడటం-



"వివిధ జోనల్ కౌన్సిళ్ళను ఏర్పాటు చేయడంలో ఈ క్రింది అంశాలు దృష్టిలో ఉంచుకోబడినవి (1) దేశం యొక్క సమగ్ర విభజన (2) ఆర్థికాభివృద్ధి అవసరాలు (3) భాషా సంబంధాలు (4) నదులు, రాకపోకలు, (5) శాంతి భద్రతలు.

"ఈ సంఘాలు సలహా సంఘాలుగానే ఉంటాయి- ఆర్థిక, సాంఘిక విషయాలలో అవి నిర్ణయాలు చేస్తాయి- సరిహద్దు వివాదాలు భాషా విషయక అల్ప సంఖ్యాకులు, అంతర రాష్ట్రీయ రవాణాలు, రాష్ట్రాల పునర్మీమాంసల వలన తలెత్తిన యితర అంశాలపై చర్చిస్తుంది.

"మరే యితర జోన్‌లో నైనా ఉన్న రాష్ట్రానికి ఒకే విధమైన సమస్యలు ఎదురైనప్పుడు జోనల్ కౌన్సిళ్ల సంయుక్త సమావేశానికి అవకాశం కల్పించ బడుతుంది.

"ప్రతి జోను దాని అవసరాలకు తగినట్లుగా నడ్డబాటు చేసుకోవాలి. ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ ఉపాధ్యక్షుడు, కార్యదర్శిగా ఉండటం అన్ని రాష్ట్రాలకూ ఒకదాని తరువాత ఒకదానికి ఆ అవకాశం కల్పించ బడటం సహకార కృషికి దర్పణం.

"ఉత్తర జోనకు సంబంధించి సంతవరకు ఢిల్లీ ప్రాంతాన్ని దాన్నే కేంద్ర రాజధానిగా ఉన్నందున దాని కేంద్రంగా ఢిల్లీ అనుకోవడం సాధ్యం కాదని అయన అన్నారు.

పునర్మీమాంసబడిన రాష్ట్రాలలోని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను విలీనం చేయాలనే నిర్ణయం అంతిమ నిర్ణయం కాదనీ, అది ప్రయోగాత్మకంగా ఉంటేనే అవసరం జరగబడుతుందనీ అయనన్నారు. మాండలికంగా మహారాష్ట్ర సి- సి- సి- అధికారం మహారాష్ట్ర, విదర్భ, నాగపూర్, మరాఠ్వాడా సి- సి- సి- లకు విస్తరించ బడుతుందనీ, అదేవిధంగా బొంబాయి సి-సి-సి- గుజరాత్ సి-సి-సి- కలసి సౌరాష్ట్ర కచ్ లతో సహా మొత్తం గుజరాతీ ప్రాంతానికి పని చేస్తుందనీ అతరువాత మొత్తం రాష్ట్రానికి ఒకే సంఘం నెలకొల్పబడుతుందనీ అయనన్నారు.

వ్యాపార ప్రాతిపదికపై విద్యుచ్ఛక్తి సరఫరా

వచ్చేమార్చి నాటికి విద్యుచ్ఛక్తి బోర్డు ఏర్పాటు కాగలదట

హైదరాబాద్, ఏప్రిల్ 23

ఆర్. టి. డి పథకం విద్యుచ్ఛక్తి శాఖనుకూడా వ్యాపార ప్రాతిపదికపై మార్చ నడపడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఇందుకోసం సర్వాధికారాలుగల విద్యుచ్ఛక్తి బోర్డు ఒకటి బొంబాయి రాష్ట్రంలోవలె 1948 మార్చిలో ఏర్పాటుకాగలదనుకుంటున్నారు-

ఈ విద్యుచ్ఛక్తి బోర్డుకు ఒక మంత్రి అధ్యక్షుడుగా ఉంటారు. ఇక బోర్డులో ఒక కార్యదర్శి అనధికార అనధికారులుగల అర్హులు సభ్యులు ఉంటారు.

బోర్డు నియమకం జరిగినప్పటి నుండి విద్యుచ్ఛక్తి వ్యవహారాలన్నీ ఆ బోర్డుకు అప్పగిస్తారు. ప్రభుత్వానికి విద్యు ప్రసేయం ఉండదట.

(ఎ. ఎన్. ఎస్)

ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల లీనీకరణ

బొంబాయి, ఏప్రిల్ 23

ద్విభాషా బొంబాయి రాష్ట్రంలోని అన్ని ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల లీనీకరణ యిప్పుడే జరగదని కేంద్ర ఇరిగేషన్ మంత్రి, బొంబాయి పి-సి-సి- అధ్యక్షుడు అయిన శ్రీ ఎస్- కె- పాటిల్- నేడిక్కడ అన్నారు- ఇంకనూ ఉద్రిక్త వాతావరణం చల్లబడలేదు గనుక యిప్పుడే లీనీకరణ జరగడం సాధ్యంకాదని అయనన్నారు.

పునర్మీమాంసబడిన రాష్ట్రాలలోని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను విలీనం చేయాలనే నిర్ణయం అంతిమ నిర్ణయం కాదనీ, అది ప్రయోగాత్మకంగా ఉంటేనే అవసరం జరగబడుతుందనీ అయనన్నారు. మాండలికంగా మహారాష్ట్ర పి- సి- సి- అధికారం మహారాష్ట్ర, విదర్భ, నాగపూర్, మరాఠ్వాడా పి- సి- సి- లకు విస్తరించ బడుతుందనీ, అదేవిధంగా బొంబాయి పి-సి-సి- గుజరాత్ పి-సి-సి- కలసి సౌరాష్ట్ర కచ్ లతో సహా మొత్తం గుజరాతీ ప్రాంతానికి పని చేస్తుందనీ అతరువాత మొత్తం రాష్ట్రానికి ఒకే సంఘం నెలకొల్పబడగలదనీ అయనన్నారు.

హైదరాబాద్ పిలువు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి త్రికండ ప్రఖ్యాత నవరత్న కల్పకనిపెట్టినవారు.

హైదరాబాదు నందు నవ్వవృత్తి నెల 27 వ తేదీన కాశీబజార్ హైదరాబాద్, కింగ్‌కోఠి రోడ్, ఫోన్: 5691 సంప్రదించవచ్చును. సంప్రదించు వేళలు: ఉ॥ 9-0 గం॥ నుండి 12 30 వరకు మరియు సా॥ 4 0 గం॥ నుండి 7 30 గం॥ వరకు వారినికలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకువీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్నకల్ప" వాడండి.

రసలు, రత్నములు, సూత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా- నవరత్నములతో తయారు చేయబడినది.

దీర్ఘవ్యాధుల నిర్మూలనకు నరములు బలహీనత, మూలబద్ధకము, అతిమూత్రవ్యాధి, మధుమేహము, నెత్తురు చెడిపోవుట, అజీర్ణ వ్యాధి, మొలలు, పోదకాస్కు, ఉబ్బసము మొదలగు వ్యాధులకు అమోఘమైన మందు సుస్థిర ఆరోగ్యము పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము ఉచిత లిటరేచరుకు వ్రాయండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

నేటి రాత్రి

రేలంగి ఇదివరలో నటించిన అన్ని చిత్రములకన్న ఇందులో అద్భుతముగా నటించెను.

రాజశ్రీ ఫిలిమ్స్ వారి

దాంపత్యం

తారా జి. వరలక్ష్మి, రేలంగి గుమ్మడి, రాగిణి, జానియర్ లక్ష్మీరాజ్యం.

మినర్వా
సికింద్రాబాద్.

రాహత్
హైదరాబాదు.

క్రిష్ణా
హైదరాబాద్.

చౌదరి
వరంగల్.

శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్
Chinna విడుదల.

మదినదర్‌బార్ అగర్‌బత్తి

బిజినెస్ అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనవి

హేమలంబి సం॥ చైత్ర బు॥ దశమి శా- 10 25 క॥ శ- శ- 1-44 రా- వ- 9 47 తె॥ 11-34 వరకు- శాలివాహనశకము లేది (4 2 1879)

పోతన

తెలుగులో కావ్య రచన జేసిన పోతన పొలం దున్నుకుంటూనే రచించాడు. మహాభాగవతం లోక ప్రసిద్ధంగా అవతరించింది. అంతట గ్రంథాన్ని యే రాజైనా అంకితము ఇవ్వరాదా అని మిత్రులు ప్రోత్సహిస్తే, ఆయన అంగీకరించలేదు. అట్లా అంకితం యిచ్చివుంటే రాజుగారి 'ఆశాడమీ' లో పోతనకు సన్మానం జరిగేది. కాని అంతా అక్కరలేదని పోతనయే రాజును లెక్క జేయలేదు.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 ఏప్రిల్ 24 బుధవారము

కాంగ్రెస్ వాదులు ఆత్మపరీక్ష

సాధారణ యెన్నికలు ముగిసి [illegible] వారాలు గడచిపోయినవి. ఈ మధ్యన వివిధ రాష్ట్రాలలోని యెన్నికలయందు కాంగ్రెస్ అభ్యర్థుల ఫలితాలు గమనించబడి సమీక్షించబడినవి. కాంగ్రెస్ సంస్థను యింతగా బలపరచవలసిన ఆవశ్యకతను కాంగ్రెస్ నాయకులు ఉద్ఘాటించుచున్నారు. సువ్యవస్థితంగా క్రమశిక్షణతో కాంగ్రెస్ సంస్థ పురోగమించకపోయినచో మన దేశములో ప్రజాస్వామ్యముయొక్క భవిష్యత్తు అంధకార బంధురంగా కన్పట్టుచున్నది. కాంగ్రెస్ అగ్రనాయకులు యీ సత్యమును గురించి సభలలో హెచ్చరిక గావించి, కాంగ్రెసు సంస్థను బలపరచుటకు తగిన కృషి గావించుచున్నారు. కాంగ్రెసువాదులకిది ఒక పరీక్షా సమయము. అగ్నిపరీక్ష గావించుకొని దేశ శ్రేయస్సు దృష్ట్యా సంస్థను పటిష్ఠము చేయవలసిన బాధ్యత కాంగ్రెసువాదులందరిమీద కలదు.

ఈ మధ్య ఇందోర్‌లోని ఒకానొక సమావేశమున ప్రసంగించుచు అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మనముందున్న అయిదు సంవత్సరాల కాలము చిక్కులి క్లిష్టమైనదనియు, యిది కాంగ్రెస్ వాదులకు పరీక్షా సమయమనియు ఉద్ఘాటించుచున్నారు. మొన్నటి యెన్నికలలో కలిగిన అనుభవము ప్రకారము కాంగ్రెసుకు శత్రుభయము యితర రాజకీయ సంస్థలవలన యెక్కువగా లేదనియు, కాంగ్రెసు శత్రువులు కాంగ్రెసులోనే ఉన్నారనియు యింటి దొంగలు చేయుచున్న నష్టము అపారమైనదనియు, యీ సమస్యను కాంగ్రెసు అభ్యుదయముకొరకు సంతృప్తికరముగా పరిష్కరింపవలసి యున్నదనియు స్పష్టమైనది. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఉద్ఘాటన యీ సత్యమునే వెల్లడి చేయుచున్నది.

ఈ సందర్భమున రాజకోటలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ మరియు కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ మురార్జీ దేశాయి పత్రికా ప్రతినిధుల సమావేశములో చెప్పిన మాటలు దేశములోని కాంగ్రెసు గోత్రీకులందరును అక్షరాలా గమనించి ఆచరించదగియున్నవి. కాంగ్రెసుసంస్థను నిర్మలముగావించుటకొరకు కాంగ్రెసువాదులు వ్యక్తిగతముగా తమను తాము పవిత్రముగా దిద్దుకొనవలెనని శ్రీ మురార్జీ తెలిపినారు. సంస్థయొక్క బలమున ప్రభుత్వాలమీద కాంగ్రెసువాదులు ఆధారపడరాదనికూడ శ్రీ దేశాయి వెల్లడిచేసినారు. ఇంగ్లీషువారి పరిపాలనా కాలమున బ్రిటిష్ సామ్రాజ్యతత్వముక్రింద నలిపివేయబడినప్పటికిని పుటము పెట్టిన బంగారమువలె కాంగ్రెసు భారతజాతికి ప్రాతినిధ్యము వహించు యేకైక సంస్థగా కూడా పొంది ప్రకాశించినది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కాంగ్రెసులో బలహీనతలు కొక్కనిదర్శనాలు కనపడుచున్నవి. ఈ సత్యమును గుర్తించి కాంగ్రెసువాదులు సంస్థను బలపరచుటకు కృషి [illegible] చేయకపోయినచో దేశములో [illegible] పరిణామాలు మంచివిగా నుండవనియు శ్రీ దేశాయి హెచ్చరించి యున్నారు.

ఈ సందర్భముననే మాట్లాడిన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ కాంగ్రెసులో అవకాశవాదులు, పదవీవ్యామోహపరులు ప్రవేశించి, తమయొక్క పదవులకొరకు సంస్థను ఉపయోగించుకొనుచున్న నిదర్శనాలు కనుపించుచున్నవనియు, పదవులకొరకు ప్రాబల్యము కొరకు సంస్థలో ప్రవేశించు వారివలన సంస్థకు హాని కలుగుట అనివార్యమనియు, యీ పదవుల ప్రాకులాటయే కాంగ్రెసులోని వివాదాలకు; సంఘర్షణలకు కారణముగా నున్నదనియు స్పష్టముచేసినారు.

ఈ విధముగా దేశ నాయకులు చేయుచున్న హెచ్చరికలను కాంగ్రెసు కార్యకర్తలు విశేషించి బాధ్యతగల స్థానాలలో వున్నవారు గమనించి తమ మాతృసంస్థకు బలము చేకూర్చుటకు కృషిచేయవలసియున్నది. చిత్తశుద్ధి, క్రమశిక్షణ, దేశాభ్యుదయ దృక్పథములో కాంగ్రెసువాదులు కృషిచేసి, యీ పరీక్షా సమయమున తమ కర్తవ్యమును చక్కగా నెరవేర్చవలసియున్నది. శ్రీ ఢేబర్, దేశాయి ప్రభృతుల హెచ్చరికలలోని ఉద్దేశము యిదియే.

—

సాలార్జంగ్ ఎస్టేట్ ఉద్యోగుల యూనియన్ సర్వసభ్య సమావేశంలో శ్రీ టి అంజయ్య [ఎం.ఎల్.ఏ] అధ్యక్షులుగా అబ్దుల్ హమీద్ కార్యదర్శిగా గం 11 గురు కార్యవర్గ సభ్యులతో మూడేళ్ల కాలానికి నిర్వాహక వర్గంఎన్నుకోబడింది.

కమ్యూనిస్టుపార్టి హింసకు దిగుతుందా

అన్న నమస్య

ఒకరుఖండించి ఒకరుఖండించని విషయమై తానుపిల్చి ప్రస్తావన

త్రివేంద్రమ్, ఏప్రిల్ 23

కేరళలో కమ్యూనిస్టు పి ఎస్ పి మిత్రకు మంత్రివర్గ ప్రతిపాదనను అనరల్ ఎన్నికలకు ముందు తర్వాత కూడా పి. ఎస్. పి. తిరస్కరించి ఉన్నప్పుడు కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ మరి శ్రీ ఆ విషయాన్ని యిటీవల ఎందుకు ప్రస్తావించవలసి వచ్చిందో అర్థం కావడం లేదని కేరళ పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ కట్టాకానుపిళ్ళై విన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అజయఘోష్ తన ప్రకటనలో కమ్యూనిస్టుపార్టీమాత్రం తానుపిల్చిన ముఖ్యమంత్రిని చేయడానికి అంగీకరించేది కాదన్నారు. అదికమ్యూనిస్టు పార్టీ సంస్కృతిని స్పష్టపరిచే ప్రకటనగా ఉందని కట్టాకానుపిళ్ళై విమర్శిస్తూ అనలు పి. ఎస్. పి. లో ఎవరుగాని తనను ముఖ్యమంత్రిగా చేయాలని కోరడమే జరగలేదన్నారు.

కేరళ ప్రభుత్వ విధానాలకు కేంద్రం అనుకూలంగా లేకపోవడమ్యూనిస్టు పార్టి హింసాపాదర్యలకు దిగనుందని సుందరయ్య ప్రకటించినట్లుకాకుండా కాంగ్రెసు ప్రకటనను సుందరయ్యకాలా ఆలస్యంగా ఖండించారంటూ ఐదుగురు దానిపై వస్తున్న విమర్శలు గమనించిన పిమ్మట అలా చేయవలసి వచ్చిందేమోనని పిళ్ళై అన్నారు. అటువంటి ప్రకటన విషయంలోనే శ్రీ రణదివే ఖండన ప్రకటన చేయలేదని కూడా పిళ్ళై వ్రస్తావించారు.

—

నీరు గాలి చోర నీయని వస్త్రాలు నేసే మగ్గం

అమెరికా వ్యవసాయశాఖచే తయారీ

వాషింగ్టన్, ఏప్రిల్ 23

గాలిని నీటిని లోనికి చొరనీయకుండా ఉండేవస్త్రాలను నేయటానికి వీలైన మగ్గమొకటి తయారుచేసినట్లుఅమెరికా వ్యవసాయశాఖ నేడు ప్రకటించింది. ఈ బట్ట చినిగిపోకుండా ఉన్నంతకాలం ఇలా గాలీ నీరూ చొరకుండా ఉండగలదని తెలుపుతుంది.

ఈపద్ధతిని కనుగొనటం వల్ల సూటి వస్త్రాల ఉపయోగాలలో సూక్ష్మ యుగం ప్రారంభం కానున్నది. కనక ఇది ప్రత్యేకంగా దాక్షిణ వస్త్రాలు తయారుచేసేవారి పాలిటి వరంగా పరిణమించి కాగలదని వ్యవసాయ శాఖాధికారులు పేర్కొన్నారు.

ఈ క్రొత్త పద్ధతిని తయారయే వస్త్రాలు ధరించి కుంభవర్షంలో అన్నప్పటికీ యేమాత్రం తడిసి పోకుండా చేయుటమేగాక ఈ వస్త్రంలో జల్లిగాలి లోపలికి పోవటానికి వీలైనంత సూక్ష్మ రంధ్రాలు ఉండటంవల్ల చల్లగా హాయిగా కూడా ఉండేటట్లు చేయగలవు.

—

అధికాహారోత్పత్తి ప్రణాళికలు

మద్రాసురాష్ట్రంలో ఒకటిన్నర లక్షల టన్నుల అదనపు పంట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

మద్రాసు రాష్ట్రానికి 1957-58 సంవత్సరానికి అధికాహారోత్పత్తి ప్రణాళికలనిమిత్తం 81 లక్షల 46 వేల రూపాయలు కేటాయించబడ్డాయి. అందులో కేంద్ర ప్రభుత్వం 68 లక్షల 60 వేలు, రాష్ట్ర ప్రభుత్వం 9 లక్షల 64 వేలు ఖర్చుపెడుతుంది. ఇందువల్ల 1 1/4 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండుతాయని అంచనా వేయబడుతున్నది.

—

శ్రీ పైడి లక్ష్మయ్య

హైదరాబాదు, ఏప్రిల్ 23

హిందూ దేవాదాయ ధర్మాదాయాల కమిషనర్ పదవిలో ఉంటున్న శ్రీ వెంకటరెడ్డి పదవీ కాలం ముగిసినందున ఆస్థానంలో మూడో పార్లమెంటు సభ్యుడు శ్రీ పైడి లక్ష్మయ్య నిర్వహించబడుతున్నట్లు అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

గోవాకు పాక్ మిలటరీ మిషన్?

పాక్ రక్షణ ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

గోవాకు ఒక మిలటరీ మిషన్‌ను పంపేవిషయమై కొన్నాళ్ళుగా పాకిస్థాన్ ప్రయత్నిస్తున్నదనికొన్ని భారతీయ పత్రికలలో ప్రచురుతమైనవార్తను పాకిస్థాన్ రక్షణశాఖ ప్రతినిధి ఒకరు ఖండించారు. ఈవిషయమై ఇక్కడి పాకిస్థాన్ హైకమీషనర్ కార్యాలయంనుండి ఒక ప్రకటనవెలువడింది

—

ఇరువురు దొంగలకు కఠిన శిక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 23

ఎ. జి. ఖాన్ అను మరోపేరుగల అబ్దుల్ గఫూర్ మరియు అమీర్ ఖాన్ అను మరోపేరుగల మహ్మద్ ఏతిఖ్ కొనసాగిన సెంట్రల్ జైలునుండి పరారై హైదరాబాదుకు వచ్చి ఇక్కడ ఒక నూజీ మంత్రి ఇంటిలో నిద్రిస్తున్నారు. ఇక్కడ ఒక నూజీ మంత్రి ఇంటిలో నిద్రిస్తున్నారు. అక్కడ ఇంటిలోని దొంగతనం చేసినందుకు జిల్లా మెజిస్ట్రేటు రాయ్ శంకర్ ప్రసాద్ వీరిని విచారించి చెరి ఒక సంవత్సరం కఠినకారాగార శిక్ష విధించారు.

నిజాం హైదరాబాదులో ఒకవేళాటలో నందు ఈ నెల 7వ తేదీన ఈ నిందితులు పోలీసులచే అరెస్టు చేయబడినారు. వీరిని పోలీసు చేయడంవల్ల ఒక రివాల్వరు ఒకబంగారు గొలుసు మరియు అద్దం కొంతనగదు దొరికినవి. ఇవి పై రెండు ఇండ్లలో వీరు దొంగిలించినవని తేలినది.

—...

పదేళ్ల సేవింగ్సు సర్టిఫికేటు

సెక్యూరిటీలుగా ఉపయోగించవచ్చునని ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

పదేళ్ళ ప్రెజరీ సేవింగ్సు సర్టిఫికేట్లను కాగితపు పెట్టె బాణిపై షెడ్యూల్డు బ్యాంకులనుంచి, సహకార బ్యాంకులనుంచి అప్పుతీసుకోవచ్చును. కాగా ప్రభుత్వం ప్రకటించింది- ఈక్రొత్త సౌకర్యం మే 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది- ఈ సర్టిఫికేట్లను కొన్నవారు డబ్బు ఇబ్బందుల వల్ల వాటిని సొమ్ము చేసుకోకుండా, నివారించడానికాను యీ ఋణ సౌకర్యం కల్పించబడింది-

—

అల్లామా మష్రూకి అరెస్టు

లాహోర్ ఏప్రిల్, 23

లాహోర్ పోలీసు నిన్న 48 మంది ఖాక్సార్ వాలంటీర్లను వారి నాయకుడు అల్లామా మష్రూకి అరెస్టుచేశారు. వీరు మే 25న భారత సరిహద్దులో ప్రవేశించుటకు పన్నిన లక్షల వాలంటీర్ల సేకరించుటకు ఇక్కడికి వచ్చియుండిరి.

—

కంపెనీ లా అడ్మినిస్ట్రేషన్ రీజియనల్ డైరెక్టరు

హైదరాబాద్, ఏప్రిల్ 23

కంపెనీ లా అడ్మినిస్ట్రేషన్ ప్రాంతీయ డైరెక్టరు శ్రీ శ్రీనివాసన్ నేడు మద్రాసునుండి యిక్కడికి వచ్చారు- వారిక్కడ మూడురోజులుంటారు- ఆయనతో కంపెనీ లా అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలు చర్చించదలచినవారు హైదరాబాద్ కామర్స్ ఛేంబర్ కార్యదర్శి చాంబర్ హౌస్సులో రేపటి 25వ తేదీలోగా తెలుపగలరు.

—

స్కాలర్‌షిప్పుల బహూకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

1957 సంవత్సరపు సాంకేతిక పథకం క్రింద అమెరికాలో సైటోలజీ, సైటోలజీ మిస్ట్రీలలో ప్రాక్టికల్ శిక్షణ పొందేందుకుగాను కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ ఎ. కె. శర్మకు, బొంబాయి ప్రభుత్వ కొలువులో పనిచేస్తున్న శ్రీ పైనత్య నారాయణకు కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నిధులు చేసినట్లు అధికార ప్రకటన జరిగింది.

గాంధీజీ వ్యక్తి సంస్కరణోద్యమం

శ్రీ కోదాటి నారాయణరావు గారి ఉపన్యాసం

హైదరాబాద్, ఏప్రిల్ 23

'గాంధీజీ' సాంఘిక సంస్కరణలను గురించి ఇటీవల శ్రీ కోదాటి నారాయణరావుగారు గాంధీ జ్ఞాన మందిరం, జిజ్ఞాసా సమితుల సంయుక్తాధ్యక్షత్వాన విద్వాంసైన సభలో ఉపన్యసిస్తూ 'ప్రతిక్రియకాదు సంఘ సంస్కర్తేకాని' ప్రతిసంఘ సంస్కర్తా ప్రవక్తకాడు' అని సాంఘిక సంస్కరణ సూత్రాన్ని వివరించారు.

"మనకు అంగ్ల జాగరితక పల్ల సంఘ సంస్కరణకు ఒక ప్రత్యేక అర్థం ఏర్పడ్డది. సంఘ సంస్కరణ ఎక్కడనుంచి ప్రారంభమైందంటే రక్షణ రాజా రాముమోహనరాయల పేరు చెప్పడం మనకు పరిపాటి. ఆయనకన్న ముందు కూడా సంఘ సంస్కరణ ఉండేది. ప్రవక్త అందరూ సంఘసంస్కరణ చేశినవారే. కాని అది ఈ అర్థంలోలేదు. దయానంద సరస్వతి, ఈశ్వరచంద్రవిద్యాసాగరులు, మరు తెలుగు దేశంలో కందుకూరి వీరేశలింగం పంతులు రాజా రాముమోహనరాయ సంఘ సంస్కరణ రోపకు చెందిన వారు అని ఆయన అన్నారు-

శ్రీ కోదాటి నారాయణరావు గారు తమ ప్రసంగంలో ఇలా తెలిపారు;

గాంధీజీ సంఘ సంస్కరణ పద్ధతి వేరు. ఆయన సంఘమేవేరు. ఆయన దృష్టిలో సంఘమంటే! మనుష్యుల సమూహం కాదు- వ్యక్తుల కూడికయ్యక్తు అంటే సామాన్య జనమంతా కాదు. వ్యక్తిత్వం విరసిల్చిన వ్యక్తులన్నమాట. సంఘంలో అగ్రగాములైయుండే వ్యక్తుల కూడికే ఆయన సంఘం- ఆయన అలాంటి వ్యక్తుల సంస్కరణకు ప్రయత్నించాడు- పాడిన సమస్యను రూపుమాపడానికి ఆయన పాడినవులకు సందేశాలివ్వలేదు- సవర్ణులకు బోధించాడు- ఆయన స్వయంగా భంగీల కాలనీలో బస చేసేవాడు. పారిణత కాలనీకను పెంచుకున్నాడు- కాని ఆయన ఇచ్చిన సందేశం మాత్రం సవర్ణ హిందువులకు, వ్యక్తిక్షయంగా వ్యక్తులను ఉద్దేశించి మాత్రమే ఇచ్చాడు- తరతరాలుగా మానవజాతిలోని పిల్లర్లరంపట్ల మనం చేస్తున్న పాపానికి శిక్ష విధించుకోవాలన్నాడు-

అలాగే ఆయన కర్మసిద్ధాంతం ప్రచారపెట్టాడంటే పెట్టబడిదారులను రక్షించడానికి, పేదవారి కన్నీరు తుడవడానికి కాదు- ధనవంతులలో ఉన్న వ్యక్తులను సంస్కరించడానికే. ఆయన అభ్యర్థన వ్యక్తులతోనే కాని అనంతో కాదు- ఆయన సత్యాగ్రహం మేమిటి, శాసనోల్లంఘన మేమిటి, వ్యక్తి సత్యాగ్రహం మేమిటి, రాట్నం మేమిటి అన్నీ వ్యక్తుల సంస్కరణకు వ్యక్తిత్వ వికాసానికి ఉద్దేశించబడినట్లు స్పష్టపడుతున్నది-

ఈ విధమైన వ్యక్తుల సంస్కరణకు ఆయన ప్రత్యేక కార్యక్రమాలు కూడ తీసుకున్నారు. వార్ధా విద్యా విధానం అందులో ముఖ్యమైంది. చిన్న చిన్నవీ, ఆదరణ సాధ్యమైన కార్యక్రమాలద్వారానే ఆయన క్రమక్రమంగా వ్యక్తుల సంస్కరణకు ఉపక్రమించాడు.

ఆయన నిర్మాణ కార్యక్రమాలన్నీ వ్యక్తుల సంస్కరణకు ఉద్దేశించబడినవే- పదమూడునుండి ఇరువది రెండు దాకా వెళ్ళి ఆయన నిర్మాణ కార్యక్రమాలలో, సభలలో ఎలా మార్పో కాలో కూడా చేర్చాడు- ఆయన వ్యక్తుల ప్రవర్తనకు ఇచ్చిన ప్రాధాన్యం బోధపడుతుంది. వ్యక్తులను స్వాధీనంలోకి తెచ్చుకోవడానికి- ఈ విధంగా సంఘాన్ని సమూలంగా సంస్కరించడానికి కృషిచేసిన మరొక మహావ్యక్తి కార్ల్ మార్క్స్- అయితే మార్క్స్ దృష్టిలో సంఘానికి మూలం ఉత్పత్తి సాధనాలు. అందుకనిఆయన కార్యక్రమాలన్నీ ఆ ఉత్పత్తి సాధనాల యాజమాన్యాన్ని మార్చేవిగా ఉంటాయి- కాని గాంధీజీదృష్టిలోనూ- ఆయనకు సంఘానికి మూలం వ్యక్తి- అందుకని ఆయన కార్యక్రమాలన్నీ వ్యక్తులను సంస్కరించడానికి ఉద్దేశించబడినవి.

అయితే ఇప్పుడు ఆయన పేరుమీద జరుగుతున్న సంస్కరణలు ఆయన ఆశయా[illegible] సాధించేవిగా లేవు ఆయన మౌలిక సూత్రం నడిపి పెట్టబడి పట్టి మెకానికల్ సంస్కరణలు జరుగుతున్నాయి- విశ్వాసంలేకనా పొట్టకూటికోసం, పేరుకీర్తికొరకు పాండే ప్రాంతములో పాల్గొనుటలు కాని, లాభాలకోసం, జీవనాధారాలకోసం ఖద్దరు మొదలగు గ్రామ పరిశ్రమల ప్రచారంచేస్తున్న వారివల్లగాని, గాంధీజీ అశించిన మౌలికమైన మార్పు సంఘంలో కాదు- వీటివల్ల కాకాలిక ప్రయోజనాలుండవచ్చు కాని, శాశ్వతంగా సంఘం సుశోభితం కాదు."

తెలంగాణకు త్వరలో ప్రాంతీయ సంఘం

తెలంగాణ రక్షణలను రాజ్యాంగబద్ధం చేసేందుకు మంత్రివర్గ ఉప సంఘం ఆలోచనలు

హైదరాబాదు, ఏప్రిల్ 23

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల విలీనీకరణకు ముందు ఉభయ ప్రాంత నాయకుల మధ్య సంప్రతింపులలో అంగీకరించబడిన తెలంగాణా రక్షణలు గ్యారంటీలకు చట్ట స్వరూప మివ్వడానికి విషయాలన్నీ ఆలోచించబడుతున్నాయి.

ఇందుకోసం ఒక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటవుతున్నది. ఆ ఉపసంఘం ఒకటిరెండు రోజులలో తయారు చేస్తుంది. దానిపై తెలంగాణకు ఒక ప్రాంతీయసంఘాన్ని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు వెలువడగలదు. రాష్ట్రాలపునర్విభజనచట్టం ప్రకారము ప్రాంతీయ సంఘాల ఏర్పాటుకు అవకాశం ఉంది.

అయితే ఈ ప్రాంతీయ సంఘం నియామకానికి సంబంధించిన అవకాశాల వ్యవహారాలన్నింటినీ కాబినెట్ లోపిస్తున్నట్లు నేడొక అధికారప్రతినిధి తెలిపారు.

ఈవిధంగా ఏర్పడే ప్రాంతీయ సంఘంలో రాష్ట్ర శాసన సభ్యులు (తెలంగాణా నుండి ఎన్నికైనవారు) ఉంటారు. తెలంగాణ ప్రాంత సభ్యులను అక్కడ కలిపివ్యవస్థీకరిస్తుంది-

ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ హోం మంత్రి శ్రీ కె. వి- రంగారెడ్డి, కేంద్ర హోం మంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు ఎ. ఎన్. ఎస్. విలేఖరి వ్రాస్తున్నాడు.

యు-పి-ఐ

సీటోలో పాక్ సభ్యత్వానికి సుహ్రావర్దీ వ్యాఖ్యానం

కరాచీ, ఏప్రిల్ 23

పాకిస్థాన్ ప్రధాని హెచ్. ఎస్. సుహ్రావర్దీ యిక్కడ ఒక ప్రకటన చేస్తూ పాకిస్థాన్ సీటోలో సభ్య రాజ్యమైనదంటే కమ్యూనిస్టు దేశాలకు శత్రురాజ్యమైనదని అర్థం కాదనీ తన స్నేహరాజ్యాలతో కలిసిందని మాత్రమే అర్థమని వ్యాఖ్యానించాడు.

సుహ్రావర్దీ ఆరు రోజుల జపాన్ పర్యటన నిమిత్తంవెళ్తూ ఇక్కడ ఒక గంటసేపు ఆగాడు. సుహ్రావర్దీకంటె ఆతన కనూకూడుడు, 7 గురు అధికారులు కూడా జపాన్ వెళ్ళుతున్నారు.

విలేఖరులతో మాట్లాడుతూ సుహ్రావర్దీ జపాన్ పర్యటన ముగిసిన తరువాత ఫిలిప్పీన్ ప్రభుత్వాధ్యక్షుడు పైకాను నాలుగు రోజులు మనిలాలో గడుపుతానని, పిమ్మట కాంకాక్ వచ్చి రెండురోజులు ఉంటానని చెప్పాడు. సింగపూర్ ప్రధాని ఎం.యు. హాన్ ప్రత్యేకంగా ఆహ్వానించినందున వచ్చేవారం కొద్దిసేపు సింగపూరులో కూడ ఆగుతానేమోనని సుహ్రావర్దీ అన్నాడు.

—

పి. సి. సి. కార్యాలయం పనివేళల మార్పు

హైదరాబాద్, ఏప్రిల్ 23

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం రేపటినుండిఅనగా 24వ తేదీ బుధవారం నుండి ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు పనిచేస్తుంది-

—

అడుగుతున్నాయి- విశ్వాసంలేకనా పొట్టకూటికోసం, పేరుకీర్తికొరకు పాండే ప్రాంతములో పాల్గొనుటలు కాని, లాభాలకోసం, జీవనాధారాలకోసం ఖద్దరు మొదలగు గ్రామ పరిశ్రమల ప్రచారంచేస్తున్న వారివల్లగాని, గాంధీజీ అశించిన మౌలికమైన మార్పు సంఘంలో కాదు- వీటివల్ల కాకాలిక ప్రయోజనాలుండవచ్చు కాని, శాశ్వతంగా సంఘం సుశోభితం కాదు."

యు.పి.లో సోషలిస్టులతో సత్యాగ్రహ ఉద్యమం

ఆర్థిక అన్యాయాన్ని పారద్రోలే ప్రయత్నాల కుదింపును ఎదుర్కొనడానికట

అలహాబాద్, ఏప్రిల్ 23

యు.పి సోషలిస్టుపార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు భర్గవీర్ గోస్వామి మే 10వ తేదీనుండి తమ పార్టీ ప్రారంభించిన దలచే సత్యాగ్రహ ఉద్యమం ఆర్థిక అన్యాయం పారద్రోలే ప్రయత్నాల తగ్గింపుపై ప్రజలు సాగించే పోరాటంలో తొలి దర్శ అని వర్ణించారు. నిన్న సాయంత్రం సోషలిస్టు పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ వీరు సోషలిస్టు పార్టీ కొన్ని ప్రాంతీయ సూత్రాలకు కట్టుబడి దేశంలో సోషలిజాన్ని పాతిపెట్టవలసిన్నదని అన్నాడు.

—

అల్ప సంఖ్యాక వర్గాల మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

1950 ఏప్రిల్‌లో జరిగిన ప్రధాన మంత్రుల ఒడంబడికను అనుసరించి, పునరావాస శాఖామంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా, అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించిన వ్యవహారాలను కూడా చూస్తూ ఉంటారు. ఆయన త్వరలోనుంచి పునరావాస, అల్పసంఖ్యాకవర్గాల మంత్రిగా వ్యవహరించబడతారు.

—

కొలంబో వెళ్ళుతూ మద్రాసులో నెహ్రూ విశ్రాంతి

మద్రాసు, ఏప్రిల్ 17

మేనెల 17 వ తేదీన కొలంబో వెళ్ళుతూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ రెండు గంటలసేపు మద్రాసులో ఆగుతారట. ఆయన రాజభవనానికి వెళ్ళి భోజనానంతరం విశ్రాంతి తీసుకుంటారు. కొలంబో నుండి ఆయన ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. ఈ వ్యవధిలోనే ఆయన మద్రాసు మంత్రులను, అధికార అనధికార ముఖ్యులను కలుస్తారు.

—

సూక్ష్మీకరణ ప్రయోగాల పరిమితీకరణ

అడ్లాయ్ స్టీవెన్సన్ విజ్ఞప్తి

షికాగో, ఏప్రిల్ 23

సూక్ష్మీకరణ బాంబు ప్రయోగాలను పరిమితం చేయడం అత్యవసరమని డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు అడ్లాయ్ స్టీవెన్సన్ గతరాత్రి ఒక విజ్ఞప్తి చేశాడు.

జపాన్ ప్రత్యేక ప్రతినిధితో అతడు మాట్లాడిన అనంతరం యీ ప్రకటనను స్టీవెన్సన్ కొనసాగించాడు- సూక్ష్మీకరణ ప్రయోగాలను పరిమితం చేయకుంటే ఆసియాలో అమెరికా పరువు నశించగలదని అతడు హెచ్చరించాడు-

—

తాండూర్‌కు విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి ఇరిగేషన్‌మంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 23

ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రి జె. వి- నరసింగరావు 20వ తేదీన తాండూర్ విద్యుచ్ఛక్తిసరఫరా స్కీముకు ప్రారంభోత్సవం చేశారు. తర్వాత మంత్రిగారికి తాండూర్ మునిసిపల్ కమిటీ పౌరసన్మాన పత్రాన్ని సమర్పించినది.

పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జి. లింగయ్య, తాండూర్ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నారాయణరావు వివిధ స్థానికసంస్థల ప్రతినిధులు మంత్రిగారికి పుష్పగుచ్ఛాలు చేశారు.

కంటి పొరకు ఆపరేషన్ లేకయే చికిత్స

"మోతి బిందు నివారణి ఔషధం" వల్ల గుణపడును. శస్త్ర చికిత్స వల్ల నేత్ర దృష్టి మందగించును మోతిబిందు నివారణి ఔషధం వల్ల పత్రపటం గలుగును కండ్ల పొరలు, కండ్ల ఎరుపు, కండ్ల పోటు, కండ్లలో నీరు కారుట, కంటిలో పువ్వులు మొదలైన నేత్ర సంబంధమైన వ్యాధులన్నిటికి ఇది రామబాణం ఈ ఔషధం వల్ల గుణపడిన వారి అవసరాలనుబట్టి అభిప్రాయములలో కొన్ని ఈ క్రింద పొందుపరచుచున్నాము

(1) నాగపురము నుండి నామన గణేశ్ రీడింగ్ గారు:- నా ఎడమ కంటిలో మోతిబిందు వుండినది నేను ఆపరేషను చేసికొనవలెనని వ్రయత్నిస్తుండగా, అదే సమయంలో మీ ప్రకటనను చూచి, మీ ఔషధము వుపయోగించినందున ఆపరేషన్ లేకయే మోతిబిందు గుణపడినది

(2) దూళే నుండి శ్రీధర బాలకృష్ణ గోరబోలె:- నా రెండు కండ్లలోను మోతిబిందు కంటిపొర వుండినది నేను ఆపరేషనుకు భయపడ్డాను నేను మోతిబిందు నివారక ఔషధమును వుపయోగించాను నా రెండు కండ్లూ ఆపరేషను లేకయే గుణపడినది మీకు నా కృతజ్ఞత.

(3) బోరామండి త్రింబక వైద్యులు- నా కుడికంటిలో మోతిబిందు ఉండినది నేను అతి మాత్రవ్యాధి గ్రస్తుడ నగుటచే శస్త్రచికిత్స చేయించుకోలేకపోతిని మోతిబిందు నివారక ఔషధంవల్ల గుణపడింది

(4) నరారామండి సదోబా లక్ష్మణ దాహ్యోవ:- కండ్లకు శస్త్రచికిత్సవల్ల నివృత్తమైనది కావ దృష్టి మాంద్యమైనది. మీ మోతిబిందు నివారణి ఔషధము రెండు నీళ్లాకు వుపయోగించగానే నా కండ్లు పూర్ణ స్వస్థి పడినందులకు మీకు నా కృతజ్ఞతను అర్పిస్తున్నాను.

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో లేక హిందీలో
సీసా 1 కి రూ. 5 పోస్టు ఖర్చులు ప్రత్యేకం
పోస్టు ఖర్చులు ప్రత్యేకము వి పి పి కి ఈ క్రింది విలాసమునకు వ్రాయండి
మధుసూధన్ & కంపెని, P.B.91 జాంనగర్ (సౌరాష్ట్ర).

ది దక్కన్ ఫ్లోర్ మిల్స్ లిమిటెడ్.

బొరంగాబాద్.

సుజి, రవ్వ మరియు దక్కన్ ఆటు
మంచిరకము తయారుచేయువారు
బేకరీలు & స్వీట్సులకు
నాణ్యమైన మంచి మైదా

THE DECCAN FLOUR MILLS LTD. LIGHT of the DECCAN

అమ్మకపు ఏజంట్లు.

కె. ఎస్. మహేందర్ సింగ్
ముక్తియార్‌గంజ్, హైద్రాబాద్.

కె. వి. తిమ్మయ్యశెట్టి
కర్నూల్.

ఇద్రిస్ & కొ
(A. A.) గంజ్ రోడ్, నిజామాబాద్.

4 వ సంయుక్త వారము.

'అల్లాఉద్దీన్ అద్భుతదీపము'
(తెలుగు)

తారాగణం: అంజలి, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, రాజసులోచన.

ప్యాలెస్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.
(Trupix) ఫస్ట్ యూ విడుదల.

10 వ సంయుక్త వారము

ఫిల్మిస్థాన్ వారి
"పేయింగ్ గెస్ట్"

తా, దేవానంద్, నూతన్, సుభాషిణి, సజ్జన్, జాగీర్‌దార్, యాకుబ్.

అశోక్ హైద్రాబాద్.
ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ విడుదల.
(Cima)

అద్భుతమైన నవవారము.

ఆదరణ రోజుకు రోజుకు హెచ్చుచున్నది.
మీరు మీ కుటుంబముతో నేడే చూడండి.

ఫిల్మిస్థాన్ వారి సాంఘిక చిత్రం
"అభిమాన్"

తారలు: అమితా-శేఖర్-యాకుబ్-చాంద్ ఉస్మాని.
దర్శకత్వం. మహేశ్ కౌల్.
సంగీతం: అనిల్ బిశ్వాస్.
ప్రభాత్ హైద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

(Cima) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా ప్రయివేటు లిమిటెడ్) విడుదల.

భారత రైల్వేల పురోభివృద్ధి
అత్తరివివరం
రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ ముఖర్జీ ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ప్రస్తుత పంచవర్ష ప్రణాళిక క్రింద రైల్వేలు అతి గురుతరమైన బాధ్యతలను నిర్వహించవలసి వుంది- అత్యవసర సన్నివేశాలు, శిక్షణపొందిన సాంకేతిక సిబ్బంది కొరతగా వుండడంవల్ల రైల్వేలయొక్క సమస్యలు ఎక్కువైనాయి- అయితే, ఈ సమస్యలన్నింటికీ అధిగమించడానికి రైల్వేలు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాయి- అని రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ సి- సి- ముఖర్జీ ఇటీవల ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రంనుంచి చేసిన ప్రసంగంలో పేర్కొన్నాడు.

శ్రీ ముఖర్జీ తన ప్రసంగంలో యింకా యిలా చెప్పారు: "భారత రైల్వేలు ప్రజలయొక్క సొత్తు- అని ప్రజలచేతనర్వహించబడుతున్నాయి- దేశంలో స్వయం సమృద్ధిని సాధించడానికి రైల్వేలు విశేషంగా కృషి చేస్తున్నాయి.

భారత ప్రభుత్వం చేసిన నిర్ణయాలు అతి త్వరగానూ, సంతృప్తికరంగా అమలు జరుపబడుతున్నాయి- భారతదేశ అవసరాలు సాధ్యమైనంతవరకూ తీర్చడానికి కృషిజరుగుతున్నవి- రైల్వే సిబ్బంది యొక్క న్యాయమైన కోర్కెలు కల్పించబడుతున్నాయి.

ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి విశేష దూరం వుండడంవల్ల, రోడ్డుద్వారానూగాని, నీటిమీదనూగాని, ఇతర రవాణా సౌకర్యాలు చెప్పుకోదగినన్ని లేనందున, రైల్వేలను అభివృద్ధి చేయడం, సమర్థతతో నాటిని నిర్వహించడం అవసరమైంది. అందువల్ల భారత ప్రభుత్వం రైల్వేలు అవసరాలకు విశేష ప్రాముఖ్యమిస్తున్నది- అవసర వస్తువుల కొరత మరం అభివృద్ధి చెందడానికి ఎక్కువగా అడ్డుకట్టలుతున్నది- దీనికితోడు ఇంధనంకూడా కొరతగా వున్నది- ఇంతేగాక శిక్షణ పొందిన సిబ్బంది కూడ తక్కువగా వుంది. ఇందుకు ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు చేయబడ్డాయి- మీరు ఇప్పటికే అతి శ్రద్ధాసక్తులతో పనిచేస్తున్నారు- వేళ తప్పక, అన్ని పనులు సక్రమంగా నిర్వహించడం అలవాటు చేసుకోవాలి. రైల్వే పరిశ్రమలు విషయంలో స్వయం సమృద్ధిని సాధించాలి- చిత్తరంజన్, పెరంబూరు కర్మాగారాలు కాక దేశంలో రైల్వే పరిశ్రమల నిర్మాణానికి అనేకచోట్ల ఏర్పాట్లుజరుగుతున్నాయి- అన్నింటికంటే ముఖ్యమైనది సిబ్బంది సంక్షేమం- సిబ్బందికి ప్రమోషన్లవిషయంలోనేమి, జీతాల స్కేళ్ళవిషయంలోనేమి, వైద్య విద్యాసౌకర్యాల విషయంలోనేమి సాధ్యమైనంతవరకు సహాయం చేయాలనేదే మా లక్ష్యం.

అయితే మనమందరం మన విధి కార్యక్రమాలలో అతి జాగ్రత్తగా వుండాలి- పూర్వపు రైల్వే మంత్రి మన మధ్యనుండి రాజీనామా యిచ్చింది అందరికీ తెలుసు- రైల్వే సిబ్బందిపట్ల ప్రేమ విశ్వాసాలను ప్రకటించినందుకు రైల్వేమంత్రికి, మన ప్రధాన మంత్రికి కృతజ్ఞత తెలియచేస్తున్నాను. ప్రమాదాలు సంభవించినప్పుడు మనం ఖంగారుపడక, వాటిని నివారించడానికి తీవ్ర కృషి చేయాలని మన ప్రధాని రైల్వేమంత్రి ఉద్బోధించారు. మనం కుల, మత, పక్ష విపక్షాలకు అతీతులమై, అందరమూ భారతీయులమనే దృష్టితో వ్యవహరించి, దేశపురోభివృద్ధికోసం పాటు పడాలి.

రాష్ట్రంలో ప్రజారోగ్య పరిస్థితి
గతమాసంలో అంటువ్యాధులు

హైద్రాబాద్, ఏప్రిల్ 23

1957 మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్‌లో కలరావ్యాధి కొంతవరకు తగ్గినప్పటికీ, రాష్ట్రంమొత్తంమీద మశూచి వ్యాధి 450 మందికి తగులగా 193 మంది మరణించారు- కడపజిల్లాలో 510 మందికిగాను 172 మంది మరణించారు. ప్రధానంగా కృష్ణా, నెల్లూరు, నిజామాబాద్, మెదక్, హైద్రాబాదు జిల్లాలలో మశూచి వ్యాధి ప్రోగినట్లు నివేదికలు అందినవి. గూన్సు, పట్టేరు గోవాదనులు, గుంటూరు, కర్నూలు, అనంతపురం, వరంగల్లు, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ క్వాచిత్కంగా కలరావ్యాధి ప్రోకింది. అవసరమైన చోటు జాగ్రత్త చర్యలన్నీ గైకొనబడినవి. వ్యాధి తలయెత్తిన ప్రాంతాలలోని నుంచినీటివనరులన్నీ బ్లీచింగ్‌పౌడరుతో 'క్లోరినేట్' చేయబడినవి. వ్యాధిసోకిన యిండ్లు, వస్తువులు పూర్తిగా శుభ్రం చేయబడినవి. వ్యాధిసోకిన ప్రాంతాలలో ప్రజలందరికీ కలరా టీకాలు వేయబడినవి.

ఈనెలలో రాష్ట్రంలో మరుగుదొడ్డి వ్యాధి ఎక్కువైనట్లు వార్తలు. మొత్తంమీద 1575 మందికి వ్యాధి సోకి 294 మంది మరణించారు. గడచిన నెలలో వ్యాధి 876 మందికి మాత్రమే తగిలి, 167 మందిమరణించారు. ముఖ్యంగా త్రికాకుళం, గూన్సు, పశ్చిమగోదావరులు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు కర్నూలు, చిత్తూరు జిల్లాలలోనూ, హైద్రాబాదు, నిజామాబాదు అంటు నగరాల్లోనూ ఈ వ్యాధి ప్రబలంగా వుంది: విశాఖ, కడప, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్, హైద్రాబాదు జిల్లాల్లో అక్కడక్కడ ఈ వ్యాధి సోకింది. టీకాలు వేసే కార్యక్రమం రాష్ట్రమంతటా విస్తృతంగా అమలు జరుపబడింది. మందు జాగ్రత్తలకు సంబంధించిన చర్యలన్నీ గైకొనబడినవి.

హైద్రాబాదులోని జ్వర మరు అనుపత్రిలో డిఫ్తీరియాయొక్క 17 కేసులు చేర్చబడినవి- ఈ నెలలో నల్లగొండ జిల్లాలో కూడా ఒకచోట సోకినట్లు వార్తలు.

ఈనెలలో ఎంటెరిక్ జ్వరముకు సంబంధించిన 5 కేసులు హైద్రాబాదులోని జ్వరముల అనుపత్రిలో చేర్చబడినవి.

ఈనెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడా ప్లేగువ్యాధి సోకలేదు. జిల్లాలలో వ్యాధి కారకప్రాంతాలలోనూ, నగరంలోనూ, ఎలుకలనూ, మిడుతలనూ పరీక్షించే కార్యక్రమం కైకొనబడినవి.

ఆంధ్రప్రదేశ్ వైద్య మహాసభ
1957 అక్టోబరులో

హైద్రాబాద్, ఏప్రిల్ 23

1957 అక్టోబరులో జరగబోవు తొలి ఆంధ్రప్రదేశ్ వైద్యమహాసభకు ఆహ్వాన కమిటీ ఎన్నుకోబడినది. వివరాలు ఇలా ఉన్నాయి:

ఉపాధ్యక్షులు డా॥ ఎన్- రాంకోటేశ్వరరావు (హైద్రాబాద్‌శాఖ), డా॥ ఎన్. కృష్ణమూర్తి (సికింద్రాబాదు), వి. రంగనాథస్వామి (హైద్రాబాదు), బి. గోపాలరావు (హైద్రాబాదు); ప్రధాన కార్యదర్శి డా॥ ఎమ్- యూసుఫ్ మిర్జా, సహాయ కార్యదర్శులు: డా॥ ఎ. ఎన్. శుంటం పేకర్ (సికింద్రాబాదు), ఎం. జానకీదేవరావు (హైద్రాబాదు); శ్రీమతి భంగారి (హైద్రాబాదు); కోశాధికారి డా॥ ఆర్. బి. జాదవ్; సహాయ కోశాధికారి డా॥ దత్లూ. నరసింగరావు.

నలుగురు కమిటీ, యితర కమిటీలు కూడా నిర్ణయించబడినవి.

ఎర్రాపాలెంలో మొక్కల సంరక్షణ కేంద్రం

ఎర్రాపాలెం, ఏప్రిల్ 23

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖవారు కొత్తగా కేంద్ర మొక్కల సంరక్షణ కేంద్రమొకటి ఎర్రాపాలెంలో స్థాపించ బడింది రాష్ట్ర శ్రేయస్సుకై ఈ కేంద్రం తన సాంకేతిక సహాయాన్నిస్తుంది.

కడప భూదాన ఉద్యమం
చింతపుత్తాయపల్లి మున్నగు గ్రామాలలో భూదానయజ్ఞం

బుద్వేలు, 23-4 57

18వ తేదీ సాయంత్రం 6 గంటలకు బుద్వేలు కాలూకా చింతపుత్తాయపల్లిలో భూదానయజ్ఞ సంకల్పంగా జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డిగారి అధ్యక్షతనసభ జరిగెను- ఆంధ్రరాష్ట్ర హరిజనసేవా సంఘకార్యదర్శి శ్రీ నతి వెంకటాచలపతిగారు ప్రారంభోత్సవం జరిపిస్తూ సమావేశమునకు ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల సంఘకార్యదర్శి శ్రీ వి- వీరభద్రప్పగారు, శ్రీ మన్నెం సుబ్బారెడ్డి, శ్రీ వి- చెన్నప్పగారు, శ్రీ యం. వి- స్వామినాథ్, శ్రీ యం. దేవదాసు మున్నగు భూదాన కార్యకర్తలు జేరారై.

శ్రీ వి- చెన్నప్పగారు ప్రారంభములో సమావేశ ఉద్దేశ్యములను వివరించి చెప్పిరి.

శ్రీ నతి వెంకటాచలపతిగారు మాట్లాడుతూ భూదానోద్యమంపై ప్రత్యేక అభిమానంచెల్లించుచున్నట్లు తెలియచేయుచూ ప్రేమఆధారంగా సమసమాజ నిర్మాణమును గురించి వివరము చేసిరి- అస్పృశ్యతా నివారణ కార్యక్రమంలో ప్రారంభించి హరిజన సేవక్ సంఘంయొక్క వివిధ కార్యక్రమములనురించి సంగించిరి

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డిగారు సభనిస్తూ భూదానోద్యమం జరిగిన విధంగా కాంగ్రెసు కార్యకర్తలు భూదానోద్యమంలో పాల్గొనుటకు వివరించి సర్వోదయ సమాజ నిర్మాణ అవశ్యకతను గురించి విపులీకరించిరి.

శ్రీ వి- చెన్నప్పగారు, గ్రామదానంగా వచ్చిన చింతపుత్తాయపల్లి గ్రామంలో గ్రామస్థులందరూ కలసి ఒకరోజు, ఒక రాత్రి ప్రజాపరిపాలన చేసి తర్వాత భూవితరణ కార్యక్రమం ప్రారంభించి ఈ క్రింది భూమిని దానంచేశారు.

శ్రీ నరసిమ్మరావు నారాయణయ్యగారు అగ్రహారం పొలంలో ఇచ్చిన 150 ఎకరాలు, 30మంది భూమిలేని హరిజన కుటుంబములకు పంచబడినవి- తిరుపెంగళాపురం శ్రీమెట పోతుల వెంకటరెడ్డి, పోలిపర్ల దిన్నయ్య, కరణం రామయ్య వగైరా వారిచ్చిన 3-90 భూమిని 6 మందికి పంచడమైనది.

పంగెడువల్లి శ్రీ పెద్దిరెడ్డి చెన్నారెడ్డి, శ్రీ పెద్దిరెడ్డి అమరనారాయణరెడ్డి గారిచ్చిన మొత్తం 30ఎకరాల పొలము అరుగురికి పంచబడినది.

పిన్నపాడు శ్రీ వి- వీరభద్రాంగారి పందన సమర్పణతో సమావేశం ముగింపబడినది.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ డి. బి. ఆర్. మిల్సు వ్యవహారాలు
కార్మిక మంత్రివద్దకు రాయబారం

హైదరాబాదు, ఏప్రిల్ 23

బి- ఎన్- టి- యు. సి. సంఘ హైద్రాబాదు శాఖ అధ్యక్షులు ఆర్. అంజయ్య ఎం- ఎల్. ఎ. నిజాం చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు మనోజీత్‌సింగ్ మరియు భద్రమజూరులతో కూడుకొన్న కార్మిక నిధిపర్గం కార్మిక మంత్రి డి. సంజీవయ్యను కలసి కార్మికులకే సమ్మె నోటీసులు ఇవ్వబడిన నిజాం చక్కెర ఫ్యాక్టరీ డి. బి. ఆర్. మిల్సుల పరిస్థితి వివరించినది.

కాక్‌ట్రాస్ ఫ్యాక్టరీ తెరిపించాలని కూడా మంత్రి కోరబడినారు-

ఆరునెలల శిక్షరద్దు

హైద్రాబాద్, ఏప్రిల్ 23

ఎక్కువగా రిక్షా నడుపుచున్న ఒకప్రక్క కన్నులేనివాలకి ఆటంకంతో మోటారును నడుపుటవలన త్రిప్పడంవల్ల బ్రతికిపోవడం జరిగినదే కాని నిర్లక్ష్యంగా జరిపిన తోలడంవల్ల కాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుజడ్జి జస్టిస్ పి. జగన్మోహన్‌రెడ్డి విజయవాడ జస్టిస్ట్రైబ్యునల్ కె. లక్ష్మీనారాయణ విషయంలో తీర్పు చెప్పారు- కృష్ణాజిల్లా పెదపులిపాడు జడ్జి జరపనికిచ్చిన ఆరునెలల కఠినశిక్ష రద్దుచేయబడినది-

రేడియో
హైద్రాబాద్

411 0 మీటర్లు (730 కిలోసైకిళ్లు)

గురువారం, ఏప్రిల్ 25

ఉ॥ 6-50 సుప్రభాతం(భ) కార్యక్రమవివరణ 7-00 తె॥ వా॥ 7-15 వార్తలు, 7-45 వ॥ వా॥, 8-00 అంబా, హిం-వా॥ 8 15 సితార్, 8-30 పాండురంగవరాటు: 8 -45 భజన్, 9 00 ప్రసార వనూప్తి.

మ॥ 12-30 శా॥ శ్రీ యు సంగీత్ (భ), 12 50 మ॥-వా॥, 1 00 మహిళా మండలి, 1-30 పాఠ్యపుస్తకం (భ), 1-50 తె-వా॥, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 తె॥ కారదాదేవి, 5 45 హిందూస్థానీ సంగీత సారం, 6 00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 పాండురంగవరాటు: సితార్, 6-30 గ్రామసీమ స్త్రీలకు, 7-00 తె-వా॥, 7-15 గ్రామసీమ(పిల్లలకు) 7-30 రాష్ట్రపతి పాలనా విషయములు చర్చ 7-45 బి-ఆర్- వాద్యబృందము 8 00 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు 8 15 రాగం,తానం పల్లవి కీపకూర్ మీనాక్షిసుందరం, పిళ్ళై 9 00 అం-వా॥ 9-15 గీతావళి, ఇ- ఎ. మోహిని 9-30 తె- శ్రీరామయ్య 10 00 షేక్ దాదా యెంబిక్ 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6 30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు 6 40 భక్తిరంజని (ఎ-భ), 7-00 తె-వా॥, 7-15 శ్రీ సూర్యతి 7-45 సంగీత శిక్షణ 8 00 అం-వా॥ 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12 30 పద్యోలిక : నిలయ విద్వాంసులు 1-00 మహిళామండలి 1 30 గానమంత (భ) 1-40 హిం వా 1-50 తె-వా॥ 2-00 సారంగి : నిలయ విద్వాంసులు, 2 30 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 కొండపల్లి సీతారామయ్య 6 00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రాష్ట్రపతి పాలనా విషయములు చర్చ 7 45 బి-ఆర్- వాద్యబృందము 8 00 ఆంధ్రప్రదేశ్ జానపదగీతాలు 8 15 రాగం,తానం పల్లవి కీపకూర్ మీనాక్షిసుందరం, పిళ్ళై 9 00 అం-వా॥ 9-15 గీతావళి, ఇ- ఎ. మోహిని 9-30 తె- శ్రీరామయ్య 10 00 షేక్ దాదా యెంబిక్ 10-30 ప్రసార సమాప్తి.

చేనేత వారోత్సవాలు
ప్రత్యేక రిబేటు మంజూరు

బొంబాయి, ఏప్రిల్ 23

భారతదేశమంతటా మే 7 వతేదీ నుంచి 11 వరకూ జరుగనున్న చేనేత వారోత్సవాల సందర్భంలో చేనేత వస్త్రాలపట్ల అభిమానంపై అదనంగా రూపాయకు మూడు నయాపైసలు రిబేటు యివ్వబడుతుంది. ప్రస్తుతం బొంబాయి రాష్ట్రంలో రూపాయకు 12 నయాపైసలు, యితర రాష్ట్రాలలో మూడికి 9 నయాపైసలు రిబేటుయివ్వబడుతున్నది. ప్రస్తుతం రూపాయకు అదనపు నయాపైసలు మాత్రమే రిబేటు యిస్తున్నప్పటికీ ఆ వారం రోజులు మాత్రమే నయాపైసలు యివ్వబడుతుంది-

సేల్స్‌టాక్స్ అప్పిలేటు ట్రిబ్యునల్
కార్యాలయపునఃప్రారంభం

ఏప్రిల్ 25 నుండి జూన్ 24 వరకు ఉదయం 8 గంటలనుండి 11 వరకు సాయంత్రం మూడు గంటలనుండి 5 గంటలవరకు పనిచేస్తాయి.

ప్రతివారికి ముఖ్య అవసరమైన
కవిరాజ్ ఎన్. ఎన్. సెన్ వారి

కర్పూరారిష్ట:- అతివిరోచనములు ముఖ్యముగా ఉగ్రమైన గ్రహణి మరియు వాంతులతో కూడిన గ్రహణికి దివ్యమైన ఔషధము యిప్పుడు దొరుకగలదు, ఆశాభంగము లేక ఆలస్యము తప్పించుకొనుటకు మీ ఆర్డరును ముందుగా పంపండి.

కస్తూరికల్పు రసాయన.- కస్తూరితో తయారైన గొప్ప ఔషధము. బలహీనత, గుండెజబ్బులతో గుండెను బలపరచును మరియు గుండెఆగిపోవుట మున్నగు గుండె వ్యాధులను వెంటనే నివారించును.

కవిరాజ్ ఎన్. ఎన్. సెన్ & కొ.
ప్రయివేట్ లిమిటెడ్
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా-1.

సికింద్రాబాద్ సబుకోర్టులో
Small Cause Suit No. 355/Of 1955.
హిందు ఆటోఇంజినియరింగు కంపెని వాది
Versus
A. L. లక్ష్మయ్య ప్రతివాది
To
A. L. లక్ష్మయ్య, నరసాపూర్, మెదకుజిల్లా.

ఈ నెంబరులోని వాది నీపై H. S. Rs. 283-9-9 కు దావా వేసియున్నాడు. నీకు ఎన్నివర్యాయములు దావాసమనులు పంపించినను నీకు ముట్టనందున 11-6-1957 తేదికి నీ తోడరుగొలవై దావా వేయబడినది. సవరరోజున ఉదయము 11 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై నీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల నీ పరోక్షమందు దావా తీర్పునిపబడునని యిందుమూలముగా నీకు తెలియపరచబడుచున్నది.

ఈ కోర్టు ముద్రతోను, నాచేవ్రాలుతోను 6-4-57 తేదిన ఇవ్వబడినది.

అనుమతితో
సి. గోపాలకృష్ణయ్య
సూపరింటెండెంటు
జిల్లా మున్సీయు సెమన్సుకోర్టు, సికింద్రాబాదు

హ్రాజు

4-1-669 నెంబరుగల రెండంతస్తుల బంగళా జాంబాగ్ రోడ్ పై 1800 గజాల ఆవరణలోగలదు. లైటు, నల్లా, ఫ్లైష్ సౌకర్యాలతో గలిగి 300 రూపాయిల కిరాయ రాబడిగలది. 28 ఏప్రిల్ ఉదయం 9 గం॥ పూర్తిహ్రాజు చేయబడును.

ప్రీమియర్ ఆక్షనర్స్
నిజాంపాహీరోడ్,
(Edwin) (మోటోహ్యాటు దుకాణము ప్రక్క.)

నేటిరాత్రి నేటిరాత్రి
సెల్వకోటి వారి
"స్వయంప్రభ"
(తెలుగు)

తా॥ జానియర్ శ్రీరంజని, రాజసులోచన, అమర్‌నాథ్ సి. ఎస్. ఆర్, చలం, మూక్కామల, శివరావు,

రీగల్ హైద్రాబాదు.
నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

శుక్రవారం [26-4-57] గొప్ప విడుదల.
సాదిక్ ప్రొడక్షన్సు
"ఛూమంతర్"



తా॥ శ్యామ, అనితాదుహ, జాగీర్‌దార్, మంజా, జానివాకర్.
సంగీతం. ఓ. పి. నాయర్. దర్శకత్వం. యం. సాదిక్.

మనోహర్ సికింద్రాబాదు.
శ్రీరామ్ పిక్చర్స్ రిలీజ్. Trupix

చెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ

1957 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి 1958 మార్చి 31 వ తేదీ వరకు వస్త్రములు ఉపకరణములు, మార్పుచేయబడిన బాడీలు మొదలగు వాటికి సంబంధించిన చిల్లర వస్తువుల సరఫరా కొరకు చెండర్లు-

ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు 1-4-1957 నుంచి 31-3-1958 వరకు అవసరమయ్యే దుస్తులు మరియు ఉపకరణములు మొదలగు వాటికి సంబంధించిన చిల్లర వస్తువుల సరఫరా కొరకు సీళ్ళు వేసిన చెండర్ల కోరబడుతున్నవి చెండర్లు దిగువ సంతకం చేసిన వారికి 1957 మే 25 వ తేదీ శనివారం సాయంత్రం 5 గం॥ ల వరకు చేరవలెను-

2 చెండరు, కంట్రాక్టు ఫారాలను, అవసరమైన వస్తువుల పట్టికనను రు. 2-రెండు ఫీజు చెల్లించి హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇనస్పెక్టరు జనరల్ కార్యాలయం నుంచి పొందవచ్చును ఫీజు మొత్తం ఏ పరిస్థితుల్లోనూ వాపసు చేయబడదు ఈ ఫీజును ప్రభుత్వ ట్రెజరీలో గాని లేదా ఇండియా స్టేటు బ్యాంకు యొక్క ఏదైనా శాఖలో గాని "XXIII పోలీసు జె మిన్సలెనియస్- మిస్సెలేనియస్" అన్నపద్దు క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జమకట్టవలెను.

జె. ఎస్- సర్దార్సింగ్,
అసిస్టెంటు పోలీసు ఇనస్పెక్టరు జనరల్
(సం) పోలీసు ఇనస్పెక్టరు, జనరల్ తరఫున.

ఆంధ్రప్రదేశ్ పోలీసుఇనస్పెక్టరు జనరల్ కార్యాలయం,
హైదరాబాదు-దక్కన్
8-4-1957

6 వ వారము
ఓలియా వారి
గొప్ప పౌరాణిక చిత్రము.
"మాయా బజార్"
(తెలుగు)

ఎ. టి. రామారావు
ఎ. నాగేశ్వరరావు,
రేలంగి,
పి. ఎస్. ఆర్.
సావిత్రి,
మరియు సూర్యకాంతం.
సాగర్ హైదరాబాద్.
ప్యారడైజ్
సికింద్రాబాద్.
(ఎయిర్ కండిషన్డ్)
నేడు 2 ఆటలు:
6-0, 9-30 గం॥
మాస్కాండేయ- వరంగల్,
సిటీ- రాయచూర్,
ప్రభాత్- నిజామాబాద్,
శ్రీరామ్- కొత్తగూడెం,
మెజిస్టిక్-మహబూబ్‌నగర్,
రోజ్ - కరీంనగర్,
సుందర్- ఖమ్మంవెట్టా.
మరియు రిలీజ్

అమెరికా పదవీవ్యవధి ముగియకుండా మరణిస్తే...

మళ్ళీ ఎన్నికలు జరిపించాలని పాకిస్థాన్ క్రొత్తసూచన

క్రాకోట్టు విల్లా, ఇండియానా, ఏప్రిల్ 23

ఒకవేళ అమెరికా అధ్యక్షుడికి ఎన్నికైన వ్యక్తి అతని ఎన్నికైన పిమ్మట 30 నెలల్లోగా మరణించినట్లయితే మళ్ళీ కొత్తగా అధ్యక్ష ఎన్నిక జరిపించాలని డెమొక్రాటిక్ పార్టీ నేషనల్ కమిటీసభ్యుడు పాకిస్థాన్ ఒక సూచన చేశాడు.

ప్రస్తుతం అమెరికా రాజ్యాంగ ప్రకారం ఎన్నికైన అధ్యక్షుడు పదవి పోతే అతని తదనంతరం కాలవ్యవధిపూర్తి అయ్యేవరకూ ఉపాధ్యక్షుడే అధ్యక్ష బాధ్యతలను కూడా నిర్వహించాల్సి ఉంది.

.....

ధార్మిక ప్రచారము

సికింద్రాబాద్, ఏప్రిల్ 23

హైదరాబాదు రెక్రూట్ ఆఫీసు సూపరింటెండెంటుగా పని చేయుచున్న శ్రీఆనంద రావు గారు హిందీ భాషా పండితులు- ఇవి సామాన్యము వీరి ధార్మిక ఉపన్యాసములచే నాకర్షితులగుచున్నవి- ప్రతి దినము ఉదయము 6 30 నుండి 7 30 గంటల వరకు వీరు సికింద్రాబాదు పెరేడు గ్రౌండ్సులో సమకూడు కొద్దిపాటి బృందమునకు మత ప్రబోధమొనర్చి హిందూ సంఘములను తన వూత్సాహ పరుగజేయుచున్నారు.

స్థానిక పరిపాలన శాఖ

మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 24వ తేదీనుండి మే 1 వరకు పర్యటనలో ఉండగలరు.

వాడపల్లి వ్యవహారము

సుబ్బాబుల్బయ్యగారి
కంకటేశం కమీషన్ ఏజంటు
లైసెన్సు నం. 4941
(కూరగాయలు)
హైదరాబాద్, 23-4-1957

120 కేజీల బస్తా ధర	
కొత్త ఉల్లిపాయ	51-0-0 55-8-0
బెండకాయ కాయ	57-0-0 59 0-0
పచ్చిమిర్చి కాయ	63 0-0 65-0 0
పాంబర్లు కాయ	
నూకలు	40 0-0 44-0-0
వరంగల్ పాంపాయ	70 0-0 74 0-0
వరంగల్ సాంబారు	64 0-0 66 8 0
కందులు పెద్దవి	44-1-0 45 2 0
కందులు చిన్నవి	39-3-0 40 1-0
మినుములు	59 0-0 60 8-0
పెసలు	42-4-0
నెల్లం	32 0-0 33-0 0
తెల్లజొన్నలు	42-0-0 48-8 0
పసుపు	41 8-0
మిరపకాయలు	100-0-0 110-0-0
పసుపు	46-0-0 47-0-0
వెనగ్గింజ	46-4-0
అల్లిగడ్డ కాయ	11-0-0 13 8-0
చింతపండు కాయ	35 0-0 40 0-0
తెల్లనువ్వులు	100-0-0 120-0-0
ఇలాచీకాయలు పి॥ (నం॥ 1.2)	
బోధన కాయ.పి (నం॥ 2)	15 0-0
పెద్దకంకిపప్పు	58-0-0
చిన్నకంకిపప్పు	52 0 0 55 0-0
శనగపప్పు	52-0-0
పెసర పప్పు	62 0-0 65 0-0
మినుప పప్పు	82-0-0 84 0-0
ఇంగుపిండి	48-0-0
పులుసలు	23 8-0 23-12-0
అముదాలు	73-0 0 73-1-0
12 కేజీలబస్తా	
ఆల్లం	1-0-0 2-0-0
వెల్లిగడ్డ	4 0-0 6-12-0
ఆలుగడ్డ	3-12-0
30 కేజీల బస్తా	
పిప్పళ్ళు	120-0-0 130-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినారు- గిట్టిన పదులు తంతవచ్చును తెప్పించుకోగలరు.

పండేబంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం,
సిద్దంబర్ బజార్
లైసెన్సు నం.4890.
హైదరాబాదు, ఏప్రిల్ 23

బంగారం	105-10 0
అరాకదేశ	105-0-0
నవరత్నం	70-0-0
తెండి 100 తూ॥	182 8-0
చిల్లర తూ॥ 1 కి॥	1-13-3

ఆంధ్ర రాష్ట్రపు హైవేస్ పనివారలు

వేతనాలలో 25 శాతము హెచ్చింపుకు అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 23

నిన్నటితో పూర్తి అయిన ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ రెండు రోజుల సమావేశాలు నిన్నటితో పూర్తి అయినవి. ఇందు రోడ్డు రవాణా పనివారల వేతనాలు 25 శాతము వెంటనే హెచ్చించాలని తీర్మానాలు ప్రస్తుతం రు. 42కన్నా హెచ్చులేవని, ప్రభుత్వం ఈమధ్య తక్కువ వేతనంగల ఉద్యోగులకు చేసిన వేతనపు హెచ్చింపు రు. 6 తమకు లభించుటలేదని ప్రభుత్వం దీనిని తమకుకూడావర్తింపచేయనిచో ఆశయసాధనకు వేరేమార్గాన్ని ఆలోచించవలసిరాగలదని తెలుపబడినది ఒక తీర్మానంలో.

మరో తీర్మానంద్వారా ఆంధ్ర తెలంగాణా ప్రాంతముల ఈ ఉద్యోగుల సర్వీస్ కండీషన్లలోగల వ్యత్యాసాల తొలగించాలనికోరినది. తెలంగాణాలలో రోజుకు ఎనిమిది గంటలు పనిచూపున వేతనాలు నిర్ణయించబడిన ఆంధ్ర ప్రాంతంలో పని గంటలు మరియు పూర్తిచేసిన పనినిబట్టి కూలీ ఏర్పరచబడినదని పేర్కొనబడినది. ఇంకొక తీర్మానంలో 20 నుండి 40 ఏండ్లు సర్వీసులోఉన్నా ఇంకా పెంపరరీగానే జరుగుట్టడాన్ని ఆపి వేసి వీరి ఉద్యోగాలను వెంటనే క్రమపరచాలని కోరబడినది. వీరి సర్వీసు క్రమీకరింపక పోవడంవల్ల ప్రావిడెంటుఫండ్ ఇతర సౌకర్యాలు వీరికి లభించకుండా అవుతున్నదని తెలుపబడినది. ఇంకా ఈ సమావేశములందు అఖిల హైదరాబాద్ రోడ్ వర్కర్ల యూనియన్ ఆంధ్ర హైవేస్‌రోడ్ వర్కర్ల యూనియన్ల విలీనీకరణకు హైదరాబాద్ ప్రధాన కార్యస్థానంగా ఆంధ్ర ప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్‌గా పేరుమార్చుటకు తీర్మానింపబడినది.

వి. ఎస్. రాజ్‌భోజ్

రాజ్యసభకు పోటీలేకుండా ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 23

భారత దళిత సేవక సంఘ అధ్యక్షులు వి. ఎస్. రాజ్‌భోజ్ బొంబాయి లెజిస్లేటివ్ అసెంబ్లీసభ్యులచే పోటీలేకుండా రాజ్యసభకు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ మృతివల్లఏర్పడిన ఖాళీకిఎన్నుకొనబడినారు. ఇదే విధంగా రాజ్యసభకు ఎన్నుకొనబడినవారు ఎస్ డి.పాటిల్, జె-హెచ్ జోషి, ఎమ్. బి. జోషిగారలు.

హైదరాబాదులో యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షాకేంద్రం

సెప్టెంబరునుండి ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 23

ఇకమీదట యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ పరీక్షలు జరిపే కేంద్రాల జాబితాలో హైదరాబాదునుకూడా చేర్చారు. సెప్టెంబరు నుండి యు- పి- ఎస్- సి పరీక్షలు ఇక్కడకూడా జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్‌కు యు-పి-ఎస్-సి పరీక్షా కేంద్రం లేనందున అభ్యర్థులు నాగపూరుకో మద్రాసుకో ప్రయాణించవలసివస్తున్నదని దానికై ఎంతో ఖర్చుకు వారు గురిఅవుతున్నారని ఆందోళన వ్యక్తపరచబడినందున పబ్లిక్ సర్వీస్ పరీక్షాకేంద్రం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

ఎన్నికల పిటిషన్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఎన్నికల కమిషనుకు ఇంతవరకు 105 ఎన్నికల పిటిషన్లు అందినట్లు అధికార రీత్యా ప్రకటింపబడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ క్రింది నియోజకవర్గాలనుండి జరిగిన ఎన్నికలు చెల్లనివని ఫిర్యాదులు అందినవి:-

వేగంబజారు (శాసనసభ) నుండి శ్రీ బద్రి విశాల్ పిటీషన్ శ్రీ కె. వి. నరసింగరావు ఎన్నికపై, బన్సీలాల్ (శాసనసభ) నుండి శ్రీ శ్రీనివాసరావు పిటీషన్ శ్రీమతి పై. సీతాకుమారి ఎన్నికపై, బుగ్గారమ్(శాసనసభ) నుండి శ్రీ నీలగిరి మురళీధరరావు పిటీషన్ శ్రీ మోహనరెడ్డి ఎన్నికపై, పూర్వతీపురం (ప్రజాప్రతినిధులసభ)నుండి శ్రీ వి. వి. గిరి పిటీషన్ శ్రీ దివ్వల సూరిదొర ఎన్నికపై.

అంతర్ పార్లమెంటరీ సమావేశం

భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

సిస్లలో యీనెల 24 వ తేదీనుంచి 28 వ తేదీవరకు జరిగే వసంతఋతు అంతర్ పార్లమెంటరీ సమావేశాలకు భారత ప్రతినిధివర్గం హాజరు అవుతుంది

ఈ ప్రతినిధివర్గంలో సభ్యులుపేర్లు యివి: పండిట్ హృదయనాథ్ కుంజ్రూ శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ బి.పి. ఘోష్ (వీరంతా పార్లమెంటు సభ్యులే), శ్రీ ఎస్. ఎల్. సక్‌దేర్, లోకసభ సంయుక్త కార్యదర్శి (ప్రతినిధివర్గానికి కార్యదర్శి).

అంతర్ పార్లమెంటరీ సంస్థలో భారతదేశ ప్రతినిధులుగా, శ్రీ హృదయనాథ్ కుంజ్రూ, శ్రీ కొత్త రఘురామయ్యగారలు యీనెల 27, 28 తేదీలలో జరిగే యీసంస్థ సమావేశంలోకూడా పాల్గొంటారు.

త్రివేంద్రానికి వినోబాజీ ఆగమనం

త్రివేంద్రం, ఏప్రిల్ 23

నేదుమంగడ్‌నుండి 12మైళ్ళుకలిగి ఆశ్చర్య విస్మయాలు కూడా యీ వేళ శేరళ రాజధాని త్రివేంద్రం చేరాడు

త్రివేంద్రం నగర శివార్లలోల గల పెనుకడలనుగోట వినోబాజీకి త్రివేంద్రంమేయర్ గోవిందకట్టినాయర్ కాంగ్రెస్ నాయకులు, పి. ఎస్. పి- నాయకులుపట్టంతానుపిళ్ళై, భూదాన కార్యకర్తలు సుస్వాగత మిచ్చారు- మహిళాకళాశాల ఆవరణలో వినోబాజీబసచేశారు.

అంబర్‌పేట పోలీసులు జరిపిన అరెస్టులు

హైదరాబాదు, ఏప్రిల్ 23

అంబర్‌పేట డివిజనుకు చెందిన ఇన్‌స్పెక్టర్ అనసద్దీన్, యూనివర్సిటీ ప్రాంతపు ఎస్సైపెక్టరు శేషగిరిరావు గార్లు గతరాత్రి పెద్దపోలీసుదళంతో వెళ్ళి అకస్మాత్తుగా వాడిపేటి ఉస్మానియా యూనివర్సిటీ పరిసరాల్లో రమంచి అరెస్టు చేశారు- వీరిదొంగతనాలకు సిద్ధమౌతుండగా అరెస్టు అయ్యారు- విచారణ సాగుతున్నది-

ఒకరిఅన్తికి కట్టం కలిగించినవేరం మీద అంబర్‌పేట పోలీసులు రాజాసింగ్ అను నాతనిని కూడా కస్టడీకి తీసుకున్నారు-

---

బేసిక్ శిక్షణా కేంద్రము

సంగారెడ్డి, ఏప్రిల్ 23

ప్రత్యేకముగా మెదక్ జిల్లాలో స్థాపించబడిన ఈ శిక్షణ కేంద్రము నుండి 18 4- 57 రోజున ద్వితీయ వర్ష శిక్షణ బృందము, ప్రథమ వర్షపు శిక్షణ బృందము అల్పాహార విందులో పిల్లోకులు కొనసాగెను. ఈ సమావేశమునకు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అంబయ్యగారు అధ్యక్షత వహించిరి.

పాఠ్యక్రమంతో కార్యక్రమము ప్రారంభించబడెను. ప్రథమ వర్ష శిక్షణలు ఇచ్చిన పిల్లోకులకు ద్వితీయ వర్షశిక్షణలు కృతజ్ఞతలను తెలిపిరి- వర్షశిక్షణలయిన శ్రీ కాలయ్యగారు పొందిన శిక్షణను అవరణలో పెట్టుట ప్రశంసించిరి. శ్రీ అంబయ్యగారు నూతన శిక్షణలనుగూర్చి ముచ్చటించిరి-

తర్వాత శిక్షణలు పాటలు, కవిత, హాస్యము మున్నగు వానిచే ప్రేక్షకులను తన్మయపరచిరి. అతిథులనూడ కొందరు కవితా గానము చేసిరి-

అంత్యమున శ్రీ నరసింగేశ్వర్ గారు ప్రథమ వర్షపు శిక్షణను కృతజ్ఞతాభివందనములు తెలిపిన తర్వాత సమావేశము 10 గంటలకు సభ ముగిసెను.

హనుమాన్ జయంతి

భువనగిరి, ఏప్రిల్ 23

14 4 57 ఆదివారం రోజున గిరిదక్షిణములైన భరతానుజాన్ దేవాలయములో 6 గంటలకు స్వామివారి పూజ జరగనున్నదని దాని తరువాత సాయంకాలము 4 గంటలకు స్వామివారి ఊరేగింపు తీయబడినది. రాత్రి 10 గంటలకు సంకీర్తనా కాలక్షేపము జరిపి 500 మంది పేద ప్రజలకు అన్నదానము గావింపబడినది.

భూమిపై రేడియో ధార్మికత ఇబ్బడి

మూడవజాతి వాళనంగాల ప్రమాదంపై పోలిస్ ప్రొఫెసర్ హెచ్చరిక

వార్సా, ఏప్రిల్ 23

నమూనాలో భూమికిగల రేడియో ధార్మికశక్తి ఇటీవలి న్యూక్లీర్ ప్రయోగాలవల్ల ద్విగుణీకృతమైందని పోలిష్ ప్రొఫెసర్ ఎల్. జారిలెవిజ్ అన్నాడు. నిన్న ఆతడు పి-ఎ-పి విలేఖరితో ప్రసంగిస్తూ ఇందువల్ల మానవజాతి నశించే ప్రమాదంఉందని రేడియో ధార్మికత అధికత్వంవల్ల వాతావరణం విషమీభవియం అవుతుందనితెలిపాడు. అయినా న్యూక్లీర్ ప్రయోగాలు జరిగిన చోట్లతప్ప మిగిలిన ప్రాంతాల్లో రేడియో ధార్మికత కొద్దిగానే ఉందని కూడా అతడు అన్నాడు.

ఐ. ఎస్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి రాజీనామా

అహ్మదాబాద్, ఏప్రిల్ 23

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐ-ఎన్-టి-యు-సి) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పి. త్రిపాఠీ తన పదవికి రాజీనామా ఇచ్చారు. అస్సాంలో సంత్రివర్గంలో శ్రీ త్రిపాఠీ చేర్చుకోబడిన కారణముగా యీ రాజీనామా ఇవ్వవలసి వచ్చింది.

శ్రీరామమనోహర వర్మ నిరాహార దీక్ష

గోవుహత్యనిషేధం, 20-4-57

ఆంధ్ర రాష్ట్ర రుమనస కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రామమనోహర్ వర్మ (శ్రీ కొల్లి శ్రీరాములుగారు) గత 20 దినముల నుండి తిరువూరు పేటికో న్యూలలోని కాల బాధితులపై జరుగుతున్న అక్రమ చర్యలు, అదినికి విరుద్ధంగా నిరాహార దీక్ష పూనినారు. ఈనాటికి 35 పౌనులు బరువు తగ్గిపోయినారు. రాష్ట్రము లోని ప్రముఖ కాంగ్రెస్ వాదులు, ప్రజలు విరివిగా వచ్చి చూచి వస్తున్నారు.

కేరళ రాష్ట్రంలోనికలడిలో

మే మొదటివారంలో జరిగే లోక్సభ సర్వేక్షణ సమ్మేళనానికి కేళ్ళ దలిచినవారు కైలేళ్ళ కన్నెకాటిళ్ళు వద్ద పౌరశాస్త్రాల విద్యార్థులకోసం ఏప్రిల్ 25 లోగా సర్వేక్షణ సమ్మేళన కార్యదర్శిని కలియవలెనని ఒక ప్రకటన తెలుపబడింది.

సంస్కృత శిక్షణ పరిషత్

స్థానికశాఖ పోషకులుగా ఉండటానికి గవర్నర్ శ్రీ సి-ఎం- త్రివేది పరిషత్ అధ్యక్షులుగా ఉండటానికి విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్-వి-పి-పట్టాభిరామారావుగారు అంగీకరించినారు.

బహుళా ఆరుసెలల్లో భద్రాచలం వద్ద వంతెనపని ప్రారంభం

సర్వేపనికి హైవేస్ చీఫ్ ఇంజనీర్‌కు అధికారాలు

హైదరాబాద్, ఏప్రిల్ 23

భద్రాచలంవద్దగోదావరినదిమీద 70 లక్షల రూపాయల ఖర్చుతో వంతెన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెడుతున్నట్లు తెలిసి వచ్చింది-

గత వారం జరిగిన ఒకఅధికారుల సమావేశంలో పి- డబ్ల్యూ- డి- వారు ఇంతకై తయారుచేసినస్కీము పరిశీలింప బడింది.

ఈ సమావేశానికి ముఖ్యులు మంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీనరసింగరావు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఓ- పుల్లారెడ్డి, హైవేస్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్- సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు-

వెంటనే సర్వే జరిపించి వంతెన నిర్మాణానికి అవసరైన ప్రదేశాన్ని నిర్ణయించే అధికారం శ్రీ సుబ్రహ్మణ్యానికి ఇవ్వబడినది- నదిలో పడవ ప్రయాణాలకు అంతరాయం లేకుండా వంతెననిర్మాణం ఉద్దేశించబడుతుంది- కలవరపాటాలో గోదావరి నది పాలాక్రమముపైనది- బస్తరు నుండి రాజమండ్రివరకు కలవరపాటా అడుగూ ఉంటుంది- కాబట్టి ఇక్కడ నిర్మించే వంతెన యీ పడవల రాకపోకలకు అటంకంకాకుండా ఎత్తుగా ఉండాల్సి ఉంటుంది.

సర్వేపని బహుశా జాబ్లు లేదా ఆరునెలలో పూర్తవుతుంది- నివేదిక అందగానే కేంద్రప్రభుత్వంలో సంప్రదించి ఆర్థిక సహాయం పొంది వంతెన నిర్మాణం ఆరంభింపబడుతుంది. (ఎ-ఎన్-ఎస్)

కొలంబో పథకం క్రింద స్కాలరుషిప్పుల మంజూరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కొలంబో పథకం క్రింద 1957వ సంవత్సరానికి విదేశాలలో శిక్షణ పొందడానికి ఈ క్రింది వారికి స్కాలరుషిప్పులు మంజూరు చేయబడ్డాయని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రకటనచేసినది- అందులో ఇంకా యిలాగుంది: "శ్రీ వి- యస్- యస్- రావు శ్రీ కె- వి- గోపాలకృష్ణ శ్రీ కె- హెచ్- రావు శ్రీ డి- సత్యనారాయణమూర్తి వీరంతా (ఆంధ్ర విశ్వవిద్యాలయం) శ్రీ ఇ- వి-యస్ తిప్పరాయుడు (కాశీ విశ్వవిద్యాలయం).

పైవారు గాక భారత దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు, పరిశుద్ధకాంగాల్ పరిశుద్ధానికి చెందిన మరొక 18మంది కూడా పై స్థానాలు పిల్లలు యివ్వబడ్డాయి.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్

హైదరాబాద్ డివిజన్ అసిస్టెంట్ మేనేజరు" ఆఫీసరు ఎస్- కె- జకరియాగారు ఇరవై భాగం 'సంపత్తిదానం' చేశారు.

రాష్ట్రాభివృద్ధి కమీషనర్ల సమావేశం

మసూరీలో 26 నుండి 30 వరకు

హైదరాబాద్, ఏప్రిల్ 23

ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ శ్రీ ఓ- పుల్లారెడ్డి రేపు మసూరీకి ప్రయాణమై వెళ్ళుతున్నారు- ఆయన రాష్ట్ర అభివృద్ధి కమిషనర్ కూడా కాబట్టి అక్కడ ఏప్రిల్ 26 నుండి 30 వరకూ జరిగే అభివృద్ధి కమిషనర్ల సమావేశంలో పాల్గొంటారు. ఆయనతోపాటు ఆంధ్రప్రదేశ్‌నుండి అదిషనల్ కెనల్ కమిషనర్ కమిషనర్ సి- నరసింహం, వాణిజ్య పరిశ్రమల శాఖ డైరెక్టరు కె-వి-విద్యాసాగర్, సహకార సంస్థల రిజిస్ట్రార్ సుబ్బిహ్మణ్యం నాయుడు, వ్యవసాయ శాఖ డైరెక్టరు బి కె- నాయుడు ఉంటారు.

మసూరీలో శ్రీ వి-టి- కృష్ణమాచారి యీ రాష్ట్ర అభివృద్ధి కమిషనర్లు, డిపార్టుమెంటుల అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తారు- ప్రతి సమావేశాభివృద్ధి ప్రాంతంలోనూ మరి దశలో ఒక మూడ్కెటింగు యూనియను ఒక సహకార వ్యవసాయ క్షేత్రం నిర్వాటు చేయడం, ప్రతి గ్రామంలో సహకారోద్యమాన్ని వ్యాప్తి చేయడం, పరపతిని విరివిగా సమకూరేయడానికి అవకాశాల కల్పించడం, ఈ మొదలైన విషయాలకు సంబంధించిన సమస్యలు ఈ సమావేశంలో చర్చింపబడుతుంది.

స్వీడన్ మంత్రి ఆత్మహత్య

గత మూడు సంవత్సరాలనుండి మంత్రి అయ్యాడు

స్టాక్‌హోం, ఏప్రిల్ 23

స్వీడన్ ప్రభుత్వపు కమ్యూనికేషన్ల మంత్రి స్టూవర్టువిగ్ స్టాక్‌హోం నిన్న స్టాక్‌హోం శివార్లలోగల తన ఇంట ఆత్మహత్య చేసుకున్నాడు. హెన్రిస్సన్ వయస్సు 40 గడిచాలోపే ఆయన మంత్రిగా నియమింపబడ్డాడు. ఆయన తెనుక భార్య ఇంపుడు పిల్లలు ఉన్నారు. ఆత్మహత్య కారణాలు దర్యాప్తు కొనసాగుతుంటే ఒక సంఘం నిర్వాటు చేయబడుతున్నది.

సెంట్రల్ రైల్వే

నోటీసు

ఈ క్రింద పరిశీలించబడిన పేళ్ల వర్గీకరణ 339 అబ్బాయ్‌పూర్ నికింద్రాబాద్ స్యాసింజరుబండి రాయచూర్-వాడి స్టేషనుల మధ్య మరియు వాడి నుండి సికింద్రాబాద్‌వరకు 1957 ఏప్రిల్ 1వ తేదీనుండి అమలులోయున్న గైడు మరియు టైమ్ టేబిల్‌లో చూపబడిన వేళలకు సవరణ నడుపబడును.

స్టేషనులు		గం॥ ని॥
రాయచూర్	అమలు	9-00
యాద్‌గిర	,,	9-11
దేవర్‌సుగర్	,,	9-21
జేవర్గి	,,	9-37
నాలాయణ్‌పేటరోడ్	,,	10-12
యాదగిరి	,,	10-41
సల్వాయి	,,	11-17
వాడి	చేరుట	11 4
వాడి	బయలు	12 15

12 వ మహత్తర వారము.

అలంకార్ చిత్ర వారి

'బారిష్'

దేవానంద్ & సూరన్, గోప్, లలితాపవార్, హెలెన్

దిల్‌షాద్ హైదరాబాద్.

హబీబ్-నాందేడ్, వైకుంఠ-వరంగల్,
Trupix మరియు రిలీజ్.

అమ్మకమునకు

శ్రీ భవానిభట్టాచార్యచే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెనీ హంగర్స్" అను నవల ననుసరించి తెలుగులో వ్రాయబడిన "ఆకలి" యను నవల కొలది ప్రతులు మాత్రమే యున్నవి. మంచి డిస్కౌంటు యివ్వబడును.

మేనేజరు.
గోలకొండ పత్రిక.

శుక్రవారము (26-4-1956) గొప్ప విడుదల.

పెండితెర చిత్రములలో ప్రఖ్యాతిచెందిన నటీనటులచే నటించబడిన ఒక గొప్ప పౌరాణిక చిత్రము.



సారథి వారి

పెద్దరికాలు

(తెలుగు)

తా॥ అంజలి- జగ్గయ్య- రేలంగి- గిరిజ- పెరుమాళ్ళు- డా॥ గోవిందరాజులు.

నిర్మాతలు.- పి. వి. ఆర్. ప్రసాద్. దర్శకత్వం:- తాపిచాణక్య.
నృత్యములు: రాగిని.

ఒకే పర్యాయము. దీపక్ మహల్ హైదరాబాదు. ప్యారమౌంట్ సికింద్రాబాదు.

మరియు రాజరాజేశ్వరి వరంగల్.

[Cima] నవయుగ రిలీజ్.

Edited Printed Published by N. Narottam Reddy M. A. for the Golkonda Press Ltd. at the Golkonda Press Hyderabad Dn